


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 221 | కర్నూలు | మంగళవారం సెప్టెంబర్ 09 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







## ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

అమరావతి, సెప్టెంబరు8(శ్రీచక్ర) : సీపీఎస్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొదటి విడుత డీఏ బకాయిలను విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులు అందరికీ 90శాతం బకాయిలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది ఏపీ ప్రభుత్వం.సుమారు ఆరు విడుతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ. 40వేల నుంచి రూ.70వేల వరకు వారి అకౌంట్లకు జమచేసింది ప్రభుత్వం. మిగిలిన వారికి ఆరు విడతల్లో అంటే ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదల పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు.




న్యూఢిల్లీ: (శ్రీచక్ర) భారత్ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు భారత్ గట్టి జవాబివ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ట్రంప్ 50 శాతం సుంకాలకు ప్రతిగా అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకాలు విధించడం ద్వారా ప్రధాని తన ధైర్యం చాటుకోవాలని అన్నారు.'ప్రధాని మంత్రి కాస్త ధైర్యం చూపించాలని మేము కోరుతున్నాం. యావద్దేశం మీకు బాసటగా నిలుస్తుంది. ఇండియా ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. మీరు అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. దేశం ఇందుకు సిద్ధంగా ఉంది. మీరు సుంకం విధిస్తే చాలు. అప్పుడు ట్రంప్ దిగివస్తారో లేదో చూడండి' అని కేజ్రీవాల్ ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.కాటన్‌పై నిర్ణయం తప్పు అమెరికా కాటన్ దిగుమతులపై 2025 డిసెంబర్ 31 వరకూ 11 శాతం ఎక్సైజ్ డ్యూటీని మినహాయిస్తూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టారు. ఈ చర్యతో స్థానిక రైతులు ప్రతికూల పరిణామాలు ఎదుర్కొంటారని, అమెరికా రైతులు సంపన్నులు అవుతారని అన్నారు. అమెరికా కాటన్ ఇక్కడకు వస్తే ఇక్కడి రైతులకు మార్కెట్‌లో రూ.900 కంటే తక్కువ వస్తుందని, అమెరికాలో రైతుల సంపన్నులు అవుతారని, గుజరాత్ రైతులు పేదలుగా మారుతారని అన్నారు. అక్టోబర్-నవంబర్ పంట సీజన్‌లో సరైన రేటుకు రైతులు మార్కెట్లో తమ ఉత్పత్తులను అమ్ముకోలేరని అన్నారు. రుణభారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలుంటాయని హెచ్చరించారు.కాటన్‌పై 100 శాతం టారిఫ్ విధించాలని, అప్పుడు ట్రంప్ దిగివస్తారని అన్నారు. ట్రంప్‌ను పిరికివాడని కూడా కేజ్రీవాల్ అభివర్ణించారు. అమెరికా కాటన్ దిగుమతులపై తిరిగి 11 శాతం డ్యూటీ విధించాలని డిమాండ్ చేసారు. దీనికి తోడు మన రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, రైతులకు ఆర్థిక సాయం అందించాలని అన్నారు. అమెరికా సుంకాల ప్రభావం వ్యవసాయ రంగంపైనే కాకుండా ఇండియాలోని డైమండ్ వర్కర్లపైన కూడా ఉంటుందన్నారు.

## ఏపీ రాజకీయాల్లోకి వైఎస్ఆర్ మనుమడు..

### పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చేసిన వైఎస్ షర్మిల



(శ్రీచక్ర) దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మనుమడు, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీపై ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. తల్లికి అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నాడని సోషల్‌మీడియాలో ప్రచారం మొదలైంది. పైగా ఇటీవల వైఎస్ షర్మిలతో కలిసి రాజారెడ్డి రైతులను పరామర్శించేందుకు వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. ఈ నేపథ్యంలో కుమారుడి పొలిటికల్ ఎంట్రీపై వైఎస్ షర్మిల కూడా క్లారిటీ ఇచ్చేశారు. అవసరమైనప్పుడు తప్పకుండా రాజకీయాల్లోకి వస్తాడని స్పష్టంచేశారు.

## ఆధార్‌ను అంగీకరించాల్సిందే..

### ఈసీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) బిహార్‌లో ఎన్నికల కమిషన్ కొనసాగిస్తున్న ఎస్ఐ ఆర్ డ్రైవ్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల జాబితాలో ఓటరుగా నమోదుకా వడానికి 12వ నిర్దేశిత డాక్యు మెంట్‌గా ఆధార్‌ను తప్పనిస రిగా తీసుకోవాలని స్పష్టంచేసిం ది. సుప్రీంకోర్టు గతంలో ఆదే శాలు ఇచ్చినప్పటికీ ఆధార్‌ను గుర్తించేందుకు ఈసీ అధికారు లు నిరాకరిస్తున్నారంటూ ఫిర్యా దులు రావడంపై అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలి చ్చింది.ఆధార్‌ను విలువైన ఐడెంటిటీ ప్రూఫ్‌గా పరిగణిం చాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఆధార్ ప్రామాణికత, వాస్తవికతను పరీక్షించే అధికారం అధికారు




లకే అప్పగిస్తున్నామని తెలిపింది. ఫీల్డ్ ఆఫీసర్లకు ఈ మేరకు వెంటనే ఆదేశాలివ్వాలని న్యాయమూర్తులు సూర్య కాంత్, జోయ్‌మాల్యా బాగ్చితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. పౌరసత్వం, వయస్సు నిర్ధారణ వంటి విషయాలలో ఆధార్‌ను కచ్చితమైన లేదా ఏకైక ఆధారంగా పరిగణించలేమని కూడా ధర్మాసనం పేర్కొంది.బిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆర్జేడీ తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ తన వాదనలు వినిపించారు. ఆధార్‌ను ఉద్దేశపూర్వకంగానే ఈసీఐ మినహాయిస్తోందన్నారు. 11 నోటిఫైడ్ డాక్యుమెంట్లను మినహా వేటినీ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అంగీకరించడం లేదని చెప్పారు. ఆధార్ వంటి యూనివర్సల్ డాక్యుమెంట్‌ను నిరాకరిస్తే ఇంక్ల్యూజివ్ ఎక్సర్‌సైజ్ అనే మాటకు అర్థం ఏముంటుందని ప్రశ్నించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ, కేవలం 'ఆధార్' ఆధారంగానే ఓటర్ స్టాటస్‌ను నిర్ధారించాలని పిటిషన్ల అభిప్రాయమా అని ప్రశ్నించారు.



తెలంగాణ రాష్ట్ర క్రీడా, యువజన, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి వాకిట శ్రీహరినినారాయణపేట జిల్లా మక్తల్ లో సోమవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలసిన శ్రీచక్ర మీడియా సంస్థ ఎండీ డా.కె.హరినాథ రెడ్డి, సీఈఓ కె.వీణా రెడ్డి, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఏపూరు కవిత, రాజశేఖర్ రెడ్డి

## మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికితను అభినందించిన సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 08: మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరఫున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు.ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.




అమరావతి/కోయంబత్తూర్, సెప్టెంబరు8 (శ్రీచక్ర) : తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలైతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు మంత్రి నారా లోకేష్. డబుల్ ఇంజన్ సర్కారు అధికారంలో ఉన్నందున ఏపీ వేగవంతంగా అభివృద్ధి సాధిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, విద్యారంగంలో తాము చేపడుతున్న సంస్కరణలు దేశంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయని తెలిపారు. ఒకసారి ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాలని అన్నామలైని ఆహ్వానించారు మంత్రి నారా లోకేష్.

## ఐఏఎస్‌లు బదిలీ.. టీటీడీ ఈఓగా మళ్లీ అనిల్ కుమార్ సింఘాల్

అమరావతి, సెప్టెంబర్ 08(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఏమ్. టీ. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అలాగే



పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ చేశారు

# సంపాదకీయం

## ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కెంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది. షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేధావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు- చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు- వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు- వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం :కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) క్రిష్ణగిరి మండలం కోటారు కొండ దగ్గర ఉన్న పులి చెర్ల లలో ఉన్న 11 ఎకరాల పొలాన్ని ఆక్రమించుకోవాలని పులి చెర్లకు చెందిన దాసరి మధు బెదిరింపులకు పాల్పడుతున్నాడని మంత్రాలయం మండలం, చిలకలడోన గ్రామానికి చెందిన మహేష్ ఫిర్యాదు చేశారు. 2) నా మొబైల్ లో ఇన్ స్టా గ్రాంలో రీల్స్ చూస్తుండగా జాబ్ గురించి హైదరాబాదు కు చెందిన జి. కె సాఫ్ట్ వేర్ గ్రూప్ కంపెనీ పేరుతో వాట్సాప్ లో మెసేజ్ పంపి, క్వాలిఫికేషన్ , నా పేరు అడిగి రూ. 12,600 తీసుకోని మోసం చేశారని కర్నూలు కు చెందిన సుకన్య ఫిర్యాదు చేశారు. 3 అనంతపురం కు చెందిన జయచంద్ర బెంగుళూరు లో ప్రవేట్ ఉద్యోగం చేస్తూ ఉద్యోగం ఇప్పిస్తానని లేదా లోన్ ఇప్పిస్తానని చెప్పి రూ. లక్ష తీసుకొని మోసం చేశాడని కర్నూలు కు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. 4)నా మొబైల్ కు పిఎం కిసాన్ పేరుతో ఎపికె ఫైల్ వచ్చిందని నా యొక్క ఫెడరల్ బ్యాంకు ఖాతా నుండి రూ. 55 వేలు , యూనియన్ బ్యాంకు ఖాతా నుండి రూ. 10 వేలు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకున్నారని రికవరీ చేసి ఇవ్వాలని కర్నూలు, కల్లూరు మండలం కు చెందిన సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. 5) కోడుమూరు రోడ్డులో ఉన్న 18 సెంట్ల స్థలాన్ని కబ్జా చేసిన మురళీమోహన్ , కంట్రాక్టర్ జాన్ ల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, షరాఫ్ బజార్ కు చెందిన వెంకటనారాయణ ఫిర్యాదు చేశారు. 6) నా పొలానికి రస్తా ఇవ్వకుండా కుర్వ నరసింహులు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గోనెగండ్ల మండలం, హెచ్. కైరవాడికి చెందిన భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 7) నా ఇల్లు 5 నెలలుగా ఖాళీగా ఉంచాను. నేను అద్దెకు ఇవ్వలేదు, నా కుమారుడు ఆర్మీలో పని చేస్తున్నాడు. నేను అక్కడికి వెళ్ళాను. నా ఇంటిలోకి తెలియని వ్యక్తి చేరి నివాసం ఉంటూ, ఖాళీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని , ఆర్మీలో పని చేస్తూ రిటైర్ అయిన కర్నూలు, మహలక్ష్మీ నగర్ కు చెందిన జయరామిరెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , సీఐలు పాల్గొన్నారు.

## నువ్వా.. నేనా?.. ఉపరాష్ట్రపతి ఎన్నికలలో రసవత్తర పోరు..!!

**ఆధిక్యంలో ఎన్డీయే అభ్యర్థిక్రాస్ ఓటింగ్‌పై 'ఇండియా' ఆశలునేడు ఎన్నికలు.. ఫలితాల ప్రకటన**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8(శ్రీచక్ర): మంగళవారం జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సన్నాహాలు తుది దశకు చేరుకున్నాయి.అధికార ఎన్డీయే, ప్రతిపక్ష కూటముల మధ్య తీవ్రమైన పోరు నడుస్తోంది. అయితే, బీజేడీ, బీఆర్ఎస్ సహా మొత్తం 18 మంది ఎంపీలు ఎవరికి ఓటు వేస్తారన్న విషయంలో స్పష్టత లేదు. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే ఎన్డీయే అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్.. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డిపై 439-324 ఓట్ల తేడాతో స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నారు. ఇది అన్ని పార్టీల ఎంపీలు తమ పార్టీల విధానాలకు అనుగుణంగా ఓటు వేస్తే, ఇంకా నిర్ణయం తీసుకోని వారి ఓట్లు ఎవరికి వెళ్తాయో పరిగణనలోకి తీసుకోకుండా లెక్కిస్తే వచ్చిన లెక్క. బీజేడీ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్ నుంచి నలుగురు, అకాలీదళ్, జడ్‌పీఎం, వీవోటీటీపీ నుంచి ఒక్కొక్కరు, అలాగే ముగ్గురు స్వతంత్ర ఎంపీలు ఇప్పటికీ తమ మద్దతు ఎవరికి అనేది స్పష్టంగా వెల్లడించలేదు. ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 781గా ఉంది, ఇందులో శిబు సోరెన్ మరణంతో సహా ఏడు ఖాళీలు ఉన్నాయి. బీజేడీకి చెందిన సస్మిత్ పాత్ర, బీఆర్ఎస్‌కు చెందిన కే సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అయితే, జేపీఎం, వీవోటీటీపీ ఎంపీలు మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.

**జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆప్ మద్దతు :** ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చిన ఆప్ తమ 10 మంది ఎంపీల మద్దతును జస్టిస్ రెడ్డికి ప్రకటించింది. 11 మంది సభ్యుల వైసీపీ రాధాకృష్ణకు మద్దతు ప్రకటించింది. ఇది రహస్య ఓటింగ్ కాబట్టి, ఇరు పక్షాలు క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఎన్నికలను రాజ్యాంగం వర్సెస్ ఆరెస్సెస్-బీజేపీ పోరుగా అభివర్ణిస్తున్న ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అని చెప్తూనే ఇతర రాజకీయ కారణాలను ప్రస్తావిస్తూ టీడీపీ, వైసీపీ, జనసేన ఎంపీలను లక్ష్యంగా చేసుకుని ఓట్లు అభ్యర్థిస్తున్నది. కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణికం ఠాగూర్ ఆదివారం వైసీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్ మిథున్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ.. మిమ్మల్ని జైలుకు పంపిన టీడీపీ, బీజేపీ అభ్యర్థికి ఓటేస్తారా? లేక రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాడుతున్న జస్టిస్ రెడ్డికి ఓటేస్తారా? అని ప్రశ్నించారు. ఫలితం ఎలా ఉన్నా, ఈ పోరులో విజయం సాధించాలని ఇండియా కూటమి పట్టుదలగా ఉంది. క్రాస్ ఓటింగ్ జరిగి తమకు విజయం లభిస్తుందని ధీమాగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 324 ఓట్లు వచ్చి ఓడిపోయినా.. ఓడిన అభ్యర్థికి లభించిన అత్యధికఓట్లు ఇవే అవుతాయి. 2002లో సుశీల్ కుమార్ షిండేకు 305 ఓట్లులభించాయి. అప్పుడు గెలుపొందిన భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు వచ్చాయి. ఇది ఇప్పటివరకు జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యంత గట్టి పోటీ.×మాక్ పోలింగ్‌లో అధికార, విపక్షాలుఈసారి ఎన్డీయే అభ్యర్థికి 500 ఓట్లు దాటే అవకాశం లేదు. 2022 ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు తమ ఓట్లు వేయకపోవడంతో జగదీప్ ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు వచ్చాయి. ఆయన కంటే ముందు ఉపరాష్ట్రపతిగా ఉన్న ఎం వెంకయ్యనాయుడు 516 ఓట్లు పొందారు. బీజేపీ ఇప్పటికే తన ఎంపీలకు ప్రాధాన్యత ఓటింగ్ విధానంలో ఎలా ఓటు వేయాలో శిక్షణ మొదలుపెట్టింది. అటు, ప్రతిపక్షం సోమవారం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో మాక్ పోల్ నిర్వహిస్తున్నది. దీని తరువాత, పార్లమెంట్ అనెక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విందు ఇవ్వనున్నారు. ఓటర్లు తమ ప్రాధాన్యతలను గుర్తించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక పెన్నులను సరఫరా చేస్తుంది. ఓటర్లు తమ బ్యాలెట్ పేపర్‌ను ఈ ప్రత్యేక పెన్నుతో మాత్రమే గుర్తించాలి, వేరే ఏ సాధనాన్ని ఉపయోగించినా చెల్లని ఓటుగా పరిగణిస్తారు.

## నానో యూరియాను వాడండి: మండల వ్యవసాయాధికారి జీరా గణేష్





మంత్రాలయం , సెప్టెంబర్ 8, (శ్రీచక్ర) : నానో యూరియా ఎరువులను వాడాలని మంత్రాలయం మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని మంత్రాలయం , తుంగభద్ర గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఎకరాకు ఆఫ్ లీటర్ నానో యూరియా వాడితే పంటలకు ఎటువంటి నష్టం ఉండదని ,నేలకు కూడా సారవంతంగా ఉంటుందన్నారు. మండలంలో ప్రైవేటు డీలర్ల వద్ద 83 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, కావలసిన వాళ్లు దగ్గర కొనుగోలు చేసుకోవచ్చన్నారు. వివిధ గ్రామాల్లోని రైతులకు రైతు సేవా కేంద్రాల్లో నానో యూరియా ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. యూరియా ఎరువుల కొరత టోల్ ఫ్రీ నెంబర్ 8341302869 , లేక మండల వ్యవసాయాధికారి లేక రైతు సేవ కేంద్రం అధికారులకు సంప్రదించాలన్నారు. అనంతరం ఎరువుల దుకాణాలు నుండి రైతులకు తహశీల్దార్ తోకలిసి యూరియా ఎరువుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుమల రెడ్డి , రైతు సేవ కేంద్రం సిబ్బంది లు ఉన్నారు.

## వందశాతం సక్సెస్ రేట్ సాధించిన రష్యా క్యాన్సర్ వాక్సిన్




ఎంటెరోమిక్స్ అని పిలవబడే ఈ వ్యాక్సిన్ నాలుగు నాన్-పాథోజెనిక్ (హానికరం కాని) వైరస్‌లతో తయారుచేసారు. అవి క్యాన్సర్ కణాలను నేరుగా లక్ష్యంగా చేసి నాశనం చేస్తాయి. అంతే కాకుండా ఈ వైరస్‌లు రోగి యొక్క రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజపరిచి, క్యాన్సర్‌ను మరింత సమర్థవంతంగా గుర్తించి పోరాడేలా చేస్తాయి. అంటే రెండు రకాల పనులు చేస్తాయన్న మాట. ఒకటి ఆంకోలిసిస్ అనగా ట్యూమర్ ని నాశనం చేయ డం. రెండు యాంటీ-ట్యూమర్ రోగనిరోధకశక్తిని యాక్టివేట్ చేయడం. కీమోథెరపీ లేదా రేడియేషన్‌కు భిన్నంగా, ఇది ఆరోగ్యకరమైన కణజాలాలను కాపాడుతుంది. క్లినికల్ ట్రయల్స్‌లో తీవ్రమైన దుష్ప్రభావాలు ఏమీ చూపలేదు. రోగులు దీనిని బాగా తట్టుకున్నారు. 18-75 సంవత్సరాల వయస్సు గల 48 వాలంటీర్స్ తో ఫేజ్-1 క్లినికల్ ట్రయల్స్ మూడు నెలల క్రితం మొదలు పెట్టారు. సెప్టెంబర్ 6 వ తేదీన ప్రిలిమి నరీ డేటా రష్యా ఆరోగ్య శాఖకు సబ్మిట్ చేసారు. ఆ రిపోర్ట్ ప్రకారం 100% బజీటబివఎ జూతీనీటతిశ్రీవ కన్ఫర్మ్ అయింది. మూడు నెలల్లో 60-80% ట్యూమర్ సైజ్ తగ్గింది. ఈ మొత్తం ట్రయల్స్ లో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఆ వాలంటీర్లు అందరూ కీమో థెరపీ, రేడియేషన్ లాంటి ఇతర ట్రీట్మెంట్స్ అన్నీ అయిపోయాక కూడా అడ్వాన్స్ స్టేజ్ క్యాన్సర్ తో బాధపడుతున్నవారు. ఇది నిజంగా గొప్ప అచీవ్మెంట్. ప్రపంచం అంతా సెలబ్రేట్ చేసుకోవాల్సిన విషయం. మిగిలిన క్లినికల్ ట్రయల్స్ పూర్తిచేసుకొని వీలైనంత త్వరలో బయటకు వస్తుంది. బయటకు వచ్చాక ఈ వ్యాక్సిన్ నిరష్యాలో ఉన్న క్యాన్సర్ బాధితులందరికీ ఫ్రీగా ఇవాలని నిర్ణయం తీసుకున్నారు.

## అవార్డు పొందిన ఉపాధ్యాయుడికి సత్కారం



మంత్రాలయం,సెప్టెంబర్ 8, (శ్రీచక్ర) : స్పోర్ట్స్ ఎక్సలెంట్ అవార్డును పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు వడ్డే నరసింహ రాజు ను సోమవారం మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గంగోత్రి తండ్రి గురురాజ్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , ఎంపిటిసి నక్కి వెంకటేష్ మంచాల సొసైటీ డైరెక్టర్ డీసీ తిమ్మప్ప తో కలిసి పాఠశాల ఆవరణలో శాలువా కపి, పూలమాలలు వేసి,మూడున్నరతులాలవెండి బ్రాస్లెట్ అందజేసి ఘనంగాసత్కరించారు.అలాగేపాఠశాలఇన్చార్జి ప్రధానోపాధ్యాయులువిఠోబరావు,సీనియర్వ్యాయమ ఉపాధ్యాయులు రవీంద్ర ను శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈకార్యక్రమంలోటీడీపీనాయకులు,కంసాలినరసింహులు రాఘవేంద్ర,మఢ్రిరాజన్న,ఉపాధ్యాయబృందంతదితరులు ఉన్నారు.

## రైతు సమస్యలపై రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి, వైకాపా కార్యకర్తలకు పిలుపు,



ఎమ్మిగనూరు ,సెప్టెంబర్, 8( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులుబుట్టాశివనీలకంఠతోఎమ్మిగనూరు,పత్తికొండ నియోజకవర్గం పరిశీలికులు,రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి కలిసి9వతారీకునరైతులసమస్యలపైజరిగేరైతుపోరు కార్యక్రమాన్ని విజయవంతంచేయాలనితెలిపారు.ఈ కార్యక్రమం లో వైకాపా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కర్లపూడి లో సీఐ వెంకటరమణ కు ఘనంగా స్వాగతం

కోట సెప్టెంబర్ 8 (శ్రీ చక్ర): కోట మండలం కర్లపూడి పంచాయతీలోని కర్లపూడి రాంబాబు స్వగృహంకు సీఐ వెంకటరమణ (గబ్బర్ సింగ్)రావడం జరిగింది.అయితే సీఐ వెంకటరమణ కు కర్లపూడిరాంబాబుఏర్పాటుచేసినతేనీటి విందు ను స్వీకరించారు.సీఐ వెంకటరమణ కర్లపూడి గ్రామానికి వస్తున్నారని సమాచారంతో పలువురు సీఐ వెంకటరమణ అభిమానులు పలువురు వచ్చి ఆయన ను కలిసి సీఐ గా పదోన్నతి పొందడంతో అభినందనలు తెలియజేశారు.అనంతరం అక్కడకి చేరినవారితో పలు విషయాలు పై చర్చించారు.కోట మండలంలో ఎస్ ఐ గా పని చేసిన పలు సేవలను కొనియాడారు. చివరిగా కర్లపూడి రాంబాబు కుటుంబ సభ్యులు కృష్ణవేణి,ఛత్రపతి లు జ్ఞాపకార్థం గా సీఐ వెంకటరమణ తో ఫొటో తీసుకోవడం జరిగింది .అభిమానంతో తమకు విందు ను ఏర్పాటు చేయడంతో కర్లపూడి రాంబాబు కు సీఐ వెంకట రమణ కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీచక్ర

మంగళవారం సెప్టెంబర్ 09 2025

## లైంగిక వేధింపులపై తక్షణ చర్యలు తీసుకునే విధంగా ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయాలి:జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు, సెప్టెంబర్ 08 (శ్రీచక్ర): లైంగిక వేధింపులపై తక్షణ చర్యలు తీసుకునే విధంగా ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టం పై, మిషన్ శక్తి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ-మార్టియల్ కౌన్సిలింగ్ సెంటర్ పై అవగాహన కల్పించే పోస్టర్ లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థ యొక్క బాధ్యత అన్నారు.. లైంగిక వేధింపులపై తక్షణ చర్యలు తీసుకునే విధంగా ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటి- ఐసిసి) ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అదే విధంగా మహిళలు తమ హక్కులు, రక్షణలు తెలుసుకొని న్యాయం పొందే విధంగా ప్రభుత్వ చట్టాలను ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. వివాహానికి ముందు జంటలు తమ సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి, సమస్యలను చర్చించడానికి, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి వన్ స్టాప్ సెంటర్ ద్వారా ప్రీ-మార్టియల్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. వివాహానికి ముందు యువతీ యువకులు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన పొందడం ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడతాయని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళల భద్రత, సంక్షేమానికి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని, ఈ క్రమంలో ప్రీ-మార్టియల్ కౌన్సిలింగ్ సెంటర్ ఒక ముఖ్యమైన ముందడుగు అని జాయింట్ కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, ఐసిడిఎస్ పిడి విజయ, మిషన్ కోఆర్డినేటర్ బాలమణి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ పి. మేరీ స్వర్ణలత, డీవీ కౌన్సిలర్ నర్మదా, జోష్టనా, సునీత తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు, సెప్టెంబర్ 08 (శ్రీచక్ర): అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 11, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, విద్యా శాఖ, డి ఆర్ డి ఏ పిడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కర్నూలు కెరీర్స్ పోర్టల్ (మైకర్నూల్ ఏపీ .గోవ్ .ఇన్.) ను సద్వినియోగం చేసుకోండి

### పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకోండి:మంత్రి టీజీ భరత్,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, సెప్టెంబర్ 08 (శ్రీచక్ర): జిల్లా లోని నిరుద్యోగ యువత కర్నూలు కెరీర్స్ పోర్టల్ (మైకర్నూల్ .ఏపీ .గోవ్ .ఇన్) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం సోమిశెట్టి తనీష్ కన్వెన్షన్ హాల్ లో వాణిజ్య అవగాహనా ప్రాంతీయ సదస్సు – సులభతర వాణిజ్య కార్యక్రమం (ఈఒడీబీ) లో భాగంగా నిర్వహించిన అవగాహనా సదస్సు లో రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి.భరత్ కర్నూలు కెరీర్స్ మైకర్నూల్ .ఏపీ .గోవ్ .ఇన్ . పోర్టల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది నదవకాశమని తెలిపారు. కర్నూలు కెరీర్ వెబ్సైట్ ద్వారా యువతకు, విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఉద్యోగ అవకాశాలు, కెరీర్ గైడెన్స్, శిక్షణా సేవలు మరియు పెట్టుబడి అవకాశాలు, నియామకాల వార్తలు, ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తుల నోటిఫికేషన్లు మరియు మెగా జాబ్ మేళాల సమాచారాన్ని అందించడం జరుగుతుందని, ఈ పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతకు ఈమెయిల్ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు సంబంధించిన సమాచారం అందచేయబడుతుందని తెలిపారు. అలాగే పరిశ్రమల యాజమాన్యాలు కూడా ఈ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నందువల్ల, ఈ పోర్టల్ లో నమోదు చేసుకున్న నిరుద్యోగ యువకులను తమ పరిశ్రమల్లో నియమించుకుని వినియోగించుకోవాలని కలెక్టర్ పరిశ్రమల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

## 10న సీఎం చంద్రబాబు అనంతపురం పర్యటనను జయప్రదం చేయండి

### రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి





అనంతపురం,సెప్టెంబర్8 (శ్రీచక్ర): ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడు 10వ తేది అనంతపురంకు సూపర్ సిక్స్ సూపర్ హిట్కార్యక్రమంలోభాగంగా విచ్చేస్తున్నా సందర్భంగా 1.చెన్నేకొత్తపల్లి మండలం, చెన్నేకొత్తపల్లి గ్రామంలో టిడిపి పార్టీ కార్యాలయం నందు, 2.ఎంపిడివో ఆఫీస్ నందు అధికారులతో , 3.రామగిరి మండలం, రామగిరి లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరుచూరి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మొబైలేజేషన్ అబ్జర్వర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ 10వ తేది పెద్ద ఎత్తున రాప్తాడు నియోజకవర్గంలోని మండలాల నుండి వారికి కేటాయించిన బస్సులు నందు కూటమి నాయకులు,కార్యకర్తలు జాగ్రత్తలు పాటించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## బాలల రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి





కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 8 (శ్రీ చక్ర ): బాలల రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఉన్నత అధికారులను కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి ఆదేశించారు. సోమవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవాసదన్ లో బాలల న్యాయం మరియు బాలల రక్షణ చట్టాల అమలుపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశము జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి మాట్లాడుతూ బాలల రక్షణ కేసులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరమని తెలిపారు. పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, హెల్త్ శాఖ, రెవెన్యూ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ శాఖలతో సమన్వయం చేసుకొని పిల్లల కేసులు త్వరగా పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం పోక్సో కోర్టు జడ్జి రాజేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ పిల్లల ప్రయోజనాల కోసం అన్ని పోలీస్ స్టేషన్ లలో ప్రత్యేక చైల్డ్ హెల్ప్ డెస్కను ఏర్పాటు చేయాలని కోరారు. పిల్లల కొరకు స్నేహపూర్వక కోర్టు గదులను సృష్టించడం మరియు విచారణ సమయంలో బాధితులకు మానసిక సామాజిక మద్దతు కల్పించడంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. జువేనైల్ జస్టిస్ బోర్డు జడ్జి అనిల్ కుమార్ మాట్లాడుతూ జువేనైల్ జస్టిస్ బోర్డు ముందు చట్టానికి విరుద్ధంగా ఉన్న పిల్లలు నిర్ణీత వ్యవధి లోగా హాజరపరిచేలా చూడాలని కోరారు. పిల్లల వయసు నిర్ధారణలో జాప్యం లేకుండా చేస్తే కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా రెవెన్యూ ఆఫీసర్ వెంకట నారాయణమ్మ, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా, డిస్టిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ నాగప్రసాద్, నంద్యాల అడిషనల్ డిస్టిక్ అండ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ శారద బాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ శారద ఢ స్వప్న, జువేనైల్ జస్టిస్ బోర్డు మెంబర్స్ మాధవి, సునీత మరియు ఉమ్మడి జిల్లాల ప్రత్యేక జువేనైల్ పోలీస్ యూనిట్ , బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో అధ్యక్షులు మౌనిక, యన్జిఓ లు పాల్గొన్నారు.

## ఉల్లిపై రాజకీయం చేస్తున్న వైసీపీ

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర): ఉల్లిపై వైసీపీ నాయకులు రాజకీయం చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు. ఉల్లి రైతులను అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు డ్రామాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో అన్ని రకాలుగా మామిడి, కొకనట్, ధాన్యం వంటి వాటిని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ప్రస్తుతం క్వింటాం ఉల్లిని రూ.1,200కు కొనుగోలు చేస్తుందని, ఇదివరకే సీఎం చంద్రబాబు ప్రకటించినట్లు గుర్తు చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నాయకులు ఈ విషయంలో రాజకీయం చేస్తున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులకు నష్టం లేకుండా చూసుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ఆహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు పని లేకుండా కేవలం రైతులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఎలాంటి సమస్య లేకున్నా ఏదో ఉన్నట్లు సృష్టించడంలో వైసీపీ నాయకులకు సాటి లేరని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర): నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజల నుండి 34 అర్జీలు రావడంతో, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఆర్.ఓ. జునైద్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. వచ్చిన విన్నపాల్లో కొన్ని 1. నగరంలో రాత్రి వేళల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనుల్లో మహిళా కార్మికుల భద్రత, రవాణా, కుటుంబ బాధ్యతల 45వ వార్డు ప్రేమ్నగర్లో సిసి రహదారి నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ బి. మాణిక్యమ్మ వినతి సమర్పించారు. 3. హోసన్న మందిరం నుండి మల్లారెడ్డి వెంచర్ వెళ్ళే మార్గంలో పిచ్చి మొక్కలను తొలగించి, బీటీ రోడ్డు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికుడు నారాయణస్వామి కోరారు. 4. సంతోష్నగర్ నేమ్బోర్డ్ వద్ద వాల్ ఫిట్టర్లను మరమ్మత్తు చేసి, రక్షణార్థం గ్రిల్ ఏర్పాటు చేయాలని సంతోష్నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి టి. రంగయ్య కోరారు. ముళ్ళకంపలు తొలగించాలని సిపిఎం పార్టీ ప్రతినిధులు రాజశేఖర్, మద్దిలేటి, పద్మావతి తదితరులు విన్నవించారు. 6. విజయలక్ష్మి నగర్, గీత ముఖర్జీ నగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని స్థానికులు రమేష్, ఇశ్రాయేలు, సుధాకర్, శ్రీనివాసులు కోరారు. 7. డాక్టర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ధర్మరాజు, శ్రీనివాసులు కోరారు.

## నేరానికి ఉపయోగించిన కత్తులు , స్కూటీ స్వాధీనం హత్యకు ప్రధాన కారణం ... గొడవలు, మనస్పర్థలు ఇమ్రాన్, యూసుఫ్ లు పరారీ

### కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్

## హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు




కర్నూలు, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర): కర్నూలు ఒకటవ పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు నగరంలోని రాధాకృష్ణ థియేటర్ సమీపంలో మడ్డియాన్ కి మసీద్ వద్ద 1వ తేదిన సాయంత్రం సుమారు 7 గంటలకు షేక్ ఇజహర్ అహ్మద్ అనే వ్యక్తి తన తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ తో పాటు మసీదులో నమాజ్ చేసుకుంటున్నారాని కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మసీదు నుండి బయటకు రాగానే కర్నూలు టౌన్ గనిగల్లి కి చెందిన ముద్దాయిలైన 1) ఇమ్రాన్ 2) ఇర్ఫాన్ 3) షేక్ జాహీన్ అహ్మద్ ఏ జహంగీర్ 4) ఎస్ ఎం డి ఇర్ఫాజ్ , 5) యూసుఫ్ లు కలసి పాత గొడవలు, మనస్పర్థలు ఏర్పడడంతో షేక్ ఇజహర్ అహ్మద్ ని చంపాలనే ఉద్దేశ్యంతో అతనిపై దాడిచేసి కత్తులతో పొడిచి రక్తగాయములు కలిగించారు. షేక్ ఇజహర్ అహ్మద్ ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8 గంటలకు చనిపోయాడు. షేక్ ఇజహర్ అహ్మద్ తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కర్నూల్ 1 టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎం . పార్థసారథి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , కర్నూలు 1 టౌన్ పీఎస్ , తబ్రేజ్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , కోడుమూరు సర్కిల్ , నాగరాజ రావు , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, కర్నూల్ ఎఎ టౌన్ పీఎస్ , ఎం . తిమ్మా రెడ్డి , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కర్నూల్ 1 టౌన్ ఖా, కర్నూలు ఒన్ టౌన్ ఎస్సై ఖాన్ మరియు సిబ్బందిని బృందాలుగా నియమించి ముద్దాయిల కోసం గాలింపు చర్యలను చేపట్టారు. రాబడిన సమాచారం మేరకు కర్నూలు 1 టౌన్ పీఎస్ సిఐ, 8వ తేదీన ఉదయం 11.30 గంటల కాలం అప్పుడు కర్నూలు టౌన్ జొహరాపురం పక్కి మసీద్ వద్ద పై తెలిపిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన 3 కత్తులను , ౦ఖ21-బిఎం -4139 రిజిస్ట్రేషన్ నంబరు గల హోండా యాక్టివా 3స్కూటీని ను స్వాధీనము చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించినందుకు కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ని , పోలీసు అధికారులను , సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించినారు. ఈ ప్రెస్ మీట్ లో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తో పాటు కర్నూలు ఒకటవ పట్టణ సిఐ పార్థసారిథి, పిసిఆర్ సిఐ శివశంకర్, కర్నూలు ఒన్ టౌన్ ఎస్సై తిమ్మారెడ్డి మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## చిన్న పారిశ్రామిక సబ్సిడీ విడుదల చేయాలని మంత్రివర్యులు టీజీ భరత్ వినతి



కర్నూలు, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర): చిన్న పారిశ్రామిక వేతలకు సబ్సిడీ గత ఐదు సంవత్సరాల నుంచి విడుదల చేయలేదని సోమవారం కప్పల నగర్ సోమిశెట్టి తన్విస్ కన్వెన్షన్ లో చిన్నతర పారిశ్రామిక వేతలు పి. దస్తగిరి, సుబ్బరాయుడు, మౌలాలి, శివరాం, మారిన్న, గిడ్డయ్య నాయక్ ,వెంకటేష్, సుదర్శన్, చిన్న ,మద్దిలేటి, సుందరం తదితరులు కలిసి వినతిపత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎం. మౌలాలి, సుబ్బరాయుడు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుంచి చిన్న తర పారిశ్రామిక ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సబ్సిడీ వేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం తెలియజేశారు. గత నెలలో విజయవాడ సచివాలయం దగ్గర కూడా ధర్నా చేపట్టినప్పటికీ కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చిన్న తరహా పారిశ్రామిక వేతలకు లబ్ధిదారులకు సబ్సిడీ వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారు ఈఎం నీళ్లు కట్టలేక ఎంతోమంది బ్యాంకు సివిల్ స్కోర్ తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం తెలియజేశారు. భవిష్యత్తులో అసెంబ్లీ సమావేశాలు అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఇప్పటికే వామపక్ష పార్టీ సిపిఐ సిపిఎం నాయకులు సీఎం చంద్రబాబు నాయుడుకి లేక పంపినప్పటి కూడా ఏమాత్రం స్పందించలేదు. ప్రతి జిల్లా నుంచి లబ్ధిదారులను ఒక తాటిపై తీసుకొని వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో త్రిమూర్తులు, రమేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీ మోల్లంఘున మహోత్సవం

**-ముగిసిన పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష**

**-పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు ఊరేగింపు**

**-శ్రీ మఠంలో తులాభారం**



మంత్రాలయం, సెప్టెంబర్ 8,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు దాదాపు 45 రోజుల పాటు చేపట్టిన 13వ చాతుర్మాస్య దీక్ష ముగింపు సందర్భంగా సీ మోల్లంగణ మహోత్సవం సోమవారం సాయంత్రం వైభవంగా జరిగింది. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ముందుగా చాతుర్మాస్య దీక్ష విరమణ సందర్భంగా సమీపంలోని కొండాపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులను ప్రత్యేక వాహనంలో ఆశీనులను చేసి రాఘవేంద్ర కూడలి దగ్గర నుంచి శ్రీ మఠం వరకు ఘనంగా ఊరేగించారు. శ్రీ మఠంలో మఠం అధికారులు, సిబ్బంది, పుర ప్రజలు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు పూలమాలతో సత్కరించి,వివిధ వస్తువులతో తులాభార చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పతి అవార్డు గ్రహీత, మహో పాధ్యాయ రాజా యస్ గిరియాచార్యులు, అప్రమేయచార్య, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ఇంజనీర్ సురేష్ కోనాపూర్,ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, వ్యాసరాజాచార్, కుర్డీ జయతీర్థాచార్, ద్వారపాలక అనంతాచార్,ప్రకాష్ స్వామి, జేపీ స్వామి పాల్గొన్నారు. అనంతరం టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు వై సీతారామిరెడ్డి,వైసీపీ మండల అధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచ్ భీమయ్య, టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ వేరు వేరు గా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు పూలమాలలు వేసి పీఠాధిపతులను సత్కరించి ఆశీస్సులు పొందారు. తదితర నాయకులు, మఠం అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన యువనేత నాగేంద్ర పుల్లయ్య కాపు కుటుంబానికి పరామర్శ

కాజులూరు, సెప్టెంబర్ 8( శ్రీచక్ర) బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు, జనసేన యువనేత డాక్టర్ దేగల నాగేంద్ర పుల్లయ్య కాపు కుటుంబాన్ని పరామర్శించిం చారు. ఈసందర్భంగా గంధం పుల్లయ కాపు మృతి తమ కుటుంబాన్ని తీవ్ర దుఃఖ సాగరంలో మునగించిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈమేరకు ఆయన వెంకటాయపాలెంలో గల మృతుడు గంధం పుల్లయ్య కాపు స్వగృహానికి వెళ్లివారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.తన తండ్రి దేగల సత్యనారాయణ(అబ్బు)కి పుల్లయ్య కాపుకి ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ,పుల్లయ్య కాపు కుటుంబానికి ధైర్యం, మానసిక బలాన్ని అందజేయడం జరిగిందని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు. మృతుడు పుల్లయ కాపు ఆత్మకు శాంతి కలగాలని నాగేంద్ర ఈసందర్భంగా కోరారు.



# రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొని వస్తున్నాం

**రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలి**

**కేంద్ర ప్రభుత్వం చేసే సర్వేలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి**

**రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్**





కర్నూలు, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని వస్తున్నదని, పరిశ్రమ వర్గాలకు రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఈజ్ ఎఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని మంత్రి టి జి భరత్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కర్నూలు నగరం లోని తనిష్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ వారు ఏర్పాటుచేసిన సులభతర వాణిజ్య కార్యక్రమం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) సమావేశంలో ×పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత15 నెలల్లో పరిశ్రమల వర్గాలలో ఒక దృఢమైన నమ్మకాన్ని తీసుకుని రాగలిగామని తెలిపారు. గతంలో పరిశ్రమల వర్గాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామిక వర్గాలకు స్వాతంత్రం వచ్చిన అనుభూతి ఉందని తెలిపారు. 2018 సంవత్సరంలో దావోస్ లో అర్సలర్ మిట్టల్ కంపెనీ వారు ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి పెట్టుబడులు పెడతామని చెప్పడం జరిగిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి చొరవ వల్ల మిట్టల్ కంపెనీ మన రాష్ట్రానికి వస్తోందని, అది కేవలం నారా చంద్రబాబు నాయుడు గారి కే సాధ్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ బిజినెస్ జరుగుతూ ఉన్నదని, వాటి ఫలితాలు వస్తూ ఉన్నాయని మంత్రి తెలిపారు. 2018 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జయరాజ్ ఇస్పాత్ కు భూమి పూజ చేసి, ఆ సమయంలో వారికి నీటి సౌకర్యం, మరికొన్ని ప్రోత్సాహకాలు కల్పిస్తామని మాట ఇవ్వడం జరిగిందని, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వారికి నీటి సౌకర్యం కల్పించే చర్యలు, ప్రోత్సాహకాలు అందిస్తూ ఉన్నదని మంత్రి తెలిపారు. వచ్చే రెండు నెలలు దాదాపు రూ. 5 వేల నుండి 6 వేల కోట్లు ఇన్సెంటివ్స్ పరిశ్రమలకు క్లియర్ చేయబోతున్నాం అని, ఇదే కాకుండా భవిష్యత్తులో ఇంకా ఎక్కువ నమ్మకం కలిగించే విధంగా ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ఇన్సెంటివ్స్ రిలీజ్ అయ్యే లాగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలు నెలకొల్పడానికి సింగిల్ విండో పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.. పారిశ్రామికవేత్తలు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే లో రాష్ట్రంలో ఇస్తున్న సేవలు తెలియజేసి, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందేందుకు వీలుగా పరిశ్రమలు వచ్చేలా కృషి చేయాలని మంత్రి టి జి భరత్ తెలియజేశారు. అబిశిక్త్ కిషోర్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ మరియు ఎండి ఏ పి ఐ ఐ సి మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో గత పది సంవత్సరాలు నుండి ఉన్నది. జిడిపిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నది. 6.5% పరిశ్రమల అభివృద్ధి సాధించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి 2047కు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని ఉన్నారు దాని ప్రకారం ప్రతి సంవత్సరం 15 శాతం అభివృద్ధి సాధించాలని నిర్దేశించడం జరిగింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలి అనే లక్ష్యం కూడా పెట్టుకోవడం జరిగింది. ఇప్పుడున్న చదువుల తోపాటు అదనంగా స్కిల్ డెవలప్మెంట్ ఉండే విధంగా మనం ప్రోత్సహిస్తున్నాం. ఏరోస్పేస్, సెమీ కండక్టర్స్ మొదలగు కొత్త టెక్నాలజీని వాడుకుంటున్నాం. మాజీ ఇస్రో చైర్మన్ సోమనాథన్ గారి తో స్పేస్ టెక్నాలజీ పై సలహాలు తీసుకుంటున్నాం, డిఫెన్స్ సిస్టం లో అభివృద్ధి చెందడానికి రాయలసీమలో డిఆర్డిఓ సహకారం తో ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఉండాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయించడం ఇప్పటివరకు 50 ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ ఎం ఎస్ ఎం ఈ పార్కులను కూడా ప్రభుత్వం ప్రోత్సహించే దానికి ముందుకు వస్తుందని తెలిపారు. రెండు లక్షల ఎకరాల లో ఎమ్ ఎస్ ఎం ఈ పార్కుల కు శ్రీకారం చుట్టాము. రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ఎంత త్వరగా సహాయం చేయగలము చేసి త్వరగా పరిశ్రమలు ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ వారి కంపెనీ లక్ష కోట్ల పెట్టుబడులు అనకాపల్లిలో పెట్టడం జరుగుతుంది ఇందులో లక్ష మందికి ఉద్యోగాలు ఉంటాయి టిసిఎస్ , కాగ్నిజెంట్ సాఫ్ట్వేర్ కంపెనీలు వైజాగ్ సిటీలో వస్తాయి. 10 వేల మంది కి ఉద్యోగాలు ఉంటాయని, మడకశిరలో కళ్యాణి డిఫెన్స్ ఎక్విప్మెంట్, ఎల్జి ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఎయిర్ కండిషన్స్ తయారు చేసే కార్యక్రమం 2027 కు పూర్తయితుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండో ద్వారా చేస్తున్న పరిశ్రమల అభివృద్ధి చర్యలు వినియోగించుకుని పరిశ్రమలు స్థాపించ వలసిందిగా కోరుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం చేస్తున్న సర్వే ను వినియోగించుకుని రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే చర్యలు తీసుకోవాల్సిందిగా పారిశ్రామికవేత్తలను డైరెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ పారిశ్రామిక రంగం, వ్యవసాయ, ఇతర సేవా రంగాల్లో ప్రతి సంవత్సరం 15% గ్రోత్ రేట్ ఉండాలని లక్ష్యంగా టార్గెట్గా నిర్ణయించారని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్ గారు జిల్లా లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో 10,000 ఎకరాల భూమి ల్యాండ్ అందుబాటులో ఉందని, ఇందులో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ముచ్చుమర్రి నుండి నీటి సరఫరాకు సంబంధించి 80% పని పూర్తయిందని, రైల్వే లైన్ ఏర్పాటుకు కూడా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు మూడు పెద్ద ప్రాజెక్ట్ లు గ్రీన్ కో, జియో మైసూర్( గోల్డ్ మైన్ పత్తికొండ ) మరియు జైరాజ్ ఇస్పాత్ కంపెనీ లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు .ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఉండాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కర్నూలు, ఎమ్మిగనూరు లలో భూమి పూజ చేయడం మిగతా నియోజకవర్గాలలో కూడా ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు భూమిని సేకరించడం జరుగుతోందన్నారు. ఇంకా సిగాచీ, అగస్త్య వంటి పరిశ్రమల ద్వారా 9000 ఉద్యోగాలు రానున్నాయని, ఒక యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆలూరు ఇతర ప్రదేశాల్లో కూడా సోలార్, విండ్ పవర్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కు ఏర్పాటు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక పరంగా అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని, అదేవిధంగా పారిశ్రామికవేత్తలు కేంద్ర ప్రభుత్వం చేసే సర్వేలో రాష్ట్ర ప్రభుత్వ సేవలను.వివరించి, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని కోరారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు 1/3 వంతు వ్యవసాయపరంగా చాలా పంటలు పండించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లాలో పండించే నంద్యాల సన్న రకం బియ్యం రాష్ట్రంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా మిర్చి, జొన్న, అరటి పండ్ల పెంపకం చేపట్టడం జరుగుతోందన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు పుష్కల అవకాశాలు ఉన్నాయన్నారు. బనగానపల్లె నియోజకవర్గం వైపు ఎక్కువ శాతం సున్నపురాయి, ఇనుప ఖనిజాల వ్యాపార నిర్వహణ చేపట్టడం జరుగుతోందన్నారు. అదేవిధంగా 33 శాతం అటవీ సంపదతో జిల్లా వ్యాపార పర్యావరణ పరంగా మెరుగైన స్థానంలో ఉందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తికి వ్యవసాయ అనుబంధ రంగాల నుండి 42 శాతం, పర్యాటకం పరంగా ఎక్కువ శాతం పురాతన దేవాలయాలు ఉండడం వలన 39 శాతం సర్వీసెస్ రంగం ద్వారా అందే అవకాశం ఉందన్నారు. ఇంకా పరిశ్రమల పరంగా 19 శాతం మేరకు సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఏ జిల్లాలో అయితే పరిశ్రమలు పెద్ద ఎత్తున ముందుకు వెళ్తాయో ఆ జిల్లా అన్ని రంగాల్లో ముందుండే అవకాశం ఉంటుందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు పరిశ్రమలు తదితర రంగాల్లో 50 శాతం అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నంద్యాల జిల్లాలో 7 సిమెంటు కర్మాగారాలు ఉండడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో వ్యవసాయం మరియు ఆహార ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అనుకూల అవకాశాలు ఉన్నాయని, సదరు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాలని కలెక్టర్ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచించారు. జిల్లాలో ఏ విధమైన పరిశ్రమ ఏర్పాటుకైన జిల్లా యంత్రాంగం వైపు నుండి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కూడా నూతన సాంకేతికతను అవలంబించుకుంటూ ఇంకా ఎక్కువ శాతం పరిశ్రమల స్థాపనకు కృషి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ తయారుచేసిన కర్నూల్ క్యారీర్స్ పోర్టల్ ను మంత్రి టి.జి. భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు తమకున్న సందేహాలను సమస్యలను మంత్రి, డైరెక్టర్ లకు వివరించి వారి నుండి సూచనలు, సమాధానాలు పొందారు. ఈ సమావేశానికి జాయింట్ డైరెక్టర్ గిరిధర్, అలిప్ కంపెనీ రమాదేవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాజా మహేంద్ర, రీజనల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్సీ ఉమాపతి, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఆఫీసర్ జవహర్ బాబు, జెడ్ ఎం మధుసూదన్, డిడి మైన్స్ మొదలగు అధికారులు పాల్గొన్నారు.

# పురోగతి పనులు ప్రజలకు కనబడాలి

**మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టి.జి. భరత్**

**రహదారుల విస్తరణలో జాప్యం చేయొద్దు**

**పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి**

**రహదారులపై గుంతలు తక్షణమే పూడ్చాలి**

**మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టి.జి. భరత్**



కర్నూలు, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర): నగర అభివృద్ధి పనుల్లో ఏమాత్రం జాప్యం తగదని, ప్రజలకు ప్రత్యక్షంగా కనబడేలా ప్రగతి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలసి మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా గత సమీక్షల్లో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిపై విపులంగా చర్చించారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు విస్తరణ, కిడ్స్ వరల్డ్ కూడలి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే బాధితులకు పరిహారం ప్రక్రియను వేగవంతం చేసి, రహదారి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వెండర్ జోన్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని, ముందుగా రెడ్ జోన్లలో ఆక్రమణలను నియంత్రించాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు బండ్ రహదారి నిర్మాణ పనులు నిలువరించకుండా కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో రహదారులపై గుర్తించిన 215 గుంతలను అత్యంత వేగంగా పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌క్యాప్, సిఎస్ఆర్ తదితర నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రతి ప్రాంతంలో ఒక పార్కును అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, మొండి బకాయిల విషయంలో ఎలాంటి ఉపేక్ష చూపొద్దని మంత్రి హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ వాజిద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు:సి.ఐ మంజునాథ్





పెద్ద కడుబూరు, సెప్టెంబర్ 8, ( శ్రీ చక్ర) : రైతులకు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సి.ఐ మంజునాథ్, ఏవో సుచరిత అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో ఉన్న పిచికారి మరియు ఎరువుల దుకాణాలను అకస్మికంగా వారు తనిఖీలు చేపట్టి యూరియా స్టాకు, సేల్స్ వివరాలను గూర్చి ఎరువుల దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు యూరియా కొరత ఉందని, ఇలాంటి సందర్భాల్లో యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించిన రైతులకు అధిక ధరలకు విక్రయించిన ఎంతటి వారినైనా ఉపేక్షించబోమన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఎరువులను, పిచికారి మందులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని హెచ్చరించారు. అలాగే రైతులు ఎరువుల దుకాణంలో పిచికారి మందులు ,ఎరువులుగాని కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులను దుకాణదారులు అందజేయాలన్నారు. అనంతరం ఎరువుల దుకాణాల నందు వారు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నిరంజన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## మంత్రి సుభాష్ కు సాంబశివరావు దంపతులు కృతజ్ఞతలు



రామచంద్రపురం, సెప్టెంబర్ 8 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన పెంకె అన్నపూర్ణ దంపతులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషిచేసిన మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెంకే సాంబశివరావు సతీమణి పెంకే అన్నపూర్ణ ను రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి అన్నపూర్ణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ అన్నపూర్ణకు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆనంతరం సాంబశివరావు దంపతులకు దుశ్సాలువి కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అందజేసి సత్కరించారు అనంతరం కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ను కూడా గౌరవార్ధం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లకు వీరు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువతను జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి





జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 8 (శ్రీ చ(క్ర)ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సోమవారం కొయ్యలగూడెం జోన్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో శాఫ్ డైరెక్టర్లు పి. ర వీంద్రనాథ్ .శ్రీమతి కె. జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో శాఫ్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ క్రీడ వ్యవస్థ పట్ల కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతిన్స్తుందని ఏజెన్సీ ఏరియాలో క్రీడలకు మా ప్రోత్సాహం సహకారం ఎప్పుడు ఉంటుందని వ్యాయామ ఉపాధ్యాయులకు ఏ అవసరం వచ్చినా సహాయ సౌకర్యాలు ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని మానసిక ఒత్తిడిని దూరం చేయడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు . వ్యాయామ ఉపాధ్యాయులు యువతను క్రీడల పట్ల అవగాహన పెంచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదగడానికి యువతను ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జోన్ అధ్యక్షులు డాక్టర్ జాన్సన్. నూజివీడు డివిజన్ అధ్యక్షులు .పి .ఎన్ సుధాకర్. జంగారెడ్డిగూడెం డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 8( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అన్నదాతపోరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చందా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి మాట్లాడుతూ... యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలి.బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి ఏరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి . పంటలు గిట్టుబాటు ధర కల్పించాలి. ఉచిత పంటల భీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింప చేయాలి .వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి . అని డిమాండ్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చంద ప్రసాద్ , గ్రామ ప్రెసిడెంట్ బోడిక భోగేశ్వర రావు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రాంపండు , వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, మరియు మండల నాయకులు బొంతు వెంకటరావు, ఆకుల రవి, గుర్రాల సుధాకర్, కట్టురి కృష్ణ, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మెరుగైన సమాజం ఉపాధ్యాయులతోనే సాధ్యం

### విద్యార్థులకు విద్యతోపాటు విలువలు నేర్పాలి
### సర్వేపల్లి స్ఫూర్తి, ఆశయాలు అనుచరనీయం





రామచంద్రపురం, సెప్టెంబర్ 8( శ్రీచక్ర)విద్యార్థులకు విద్యతోపాటు విలువలు నేర్పాలని, అప్పుడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం మండల పరిషత్ అధికారి కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన గురుపూజోత్సవం వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్మరిస్తూ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5 న టీచర్స్ డే నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో పలు సంస్కరణ తీసుకొచ్చి ఉపాధ్యాయుల గౌరవాన్ని కూటమి ప్రభుత్వం కాపాడిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. నిరుపేదల విద్యను ప్రోత్సహిస్తూ మంత్రి సుభాష్ 112 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నారన్నారు. వారికి ఉద్యోగం వచ్చేవరకు బాధ్యత తీసుకున్నామని వెల్లడించారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదని మంత్రి సుభాష్ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గురువులను తన చేతుల మీదుగా సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నాఅన్నారు. ఎంపీపీ అంబటి భవాని మాట్లాడుతూ సమాజంలోని అజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞానాన్ని అందించేది గురువులని వారిని గౌరవించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంఈఓ లు వీర రాఘవరెడ్డి, నాగేశ్వరిలు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారి భవితవ్యాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు గురువులు కృషి చేయాలన్నారు. ఎస్ కె పి పి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాయుడు మాస్టర్ మాట్లాడుతూ ఒక సాధారణ ఉపాధ్యాయుడుగా పనిచేసిన తనకు ఉన్నతమైన ఎస్ కే పి పి ట్రస్ట్ బోర్డు చైర్మన్గా అవకాశం కల్పించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ లోకం పట్ల మంత్రి సుభాష్ కు అపారమైన గౌరవం ఉందని ఉదహరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, గౌరీ శంకర్, వాడ్రేవు సాయి ప్రసాద్, విత్తనాల వెంకటరమణ, చందమామ వాసు, పలువురు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

**కార్మిక శాఖ మంత్రి సుభాష్.త్వరలో దయాలసిస్, ఫిజియోథెరపీ యూనిట్లు ప్రారంభం**
**40 లక్షల వ్యయంతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్108 అంబులెన్స్ ప్రారంభం**
**ఒకేసారి ముగ్గురు రోగులను తరలించేందుకు వీలుఅందుబాటులో 28 రకాల అత్యవసర ఔషధాలు**









రామచంద్రపురం సెప్టెంబర్ 8 (శ్రీచక్ర)రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్య పరిరక్షణ వసతుల కల్పన కొరకు విశేషంగా కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలి పారు. సోమవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు సుమారు 40 లక్షల అంచనా వ్యయంతో కేటాయించిన అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అంబు లెన్స్ ను మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 25 లక్షల వరకు వైద్య సేవలు ఉచి తంగా అందజేస్తుందన్నారు. ఈవాహనంలో అడ్వాన్సు డ్ లైఫ్ సపోర్ట్ తో ఒకేసారి ముగ్గురు రోగులను తరలిం చేందుకు వీలు ఉందన్నారు. ఈ వాహనంలో 28 రకాల అత్యవసర ఔషధాలు అం దుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చి దిద్దే క్రమంలో ఆరోగ్య పరిరక్షణకై అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తోందన్నారు. త్వరలో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు కిడ్నీ రోగుల నిమిత్తం దయాలసిస్ యూనిట్, ఫిజియోథెరపీ యూనిట్ను కేటాయించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు .నేటి పోటీ ఒత్తిడి ప్రపంచంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఆరోగ్య వసతులు ఉండాలని ముందుచూపు సంకల్పంతో ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షణకై పెద్ద పీటను వేసిందన్నారు. అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ఆయన వార్డులను సందర్శించి రోగుల ఆరోగ్య స్థితిగతులను అందుతున్న వైద్య సేవలను అడిగి తెలు సుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి రోగులు త్వరగా కోలుకునే విధంగా సత్వర వైద్య సేవలను అందించాలనీ ఈసందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి అవినాష్ మార్కెటింగ్చైర్పర్సన్ అక్కల రిష్వత్ రాయ్, కూటమి పార్టీకి చెందిన పలువురు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ను అభివృద్ధి చేస్తాం..,

**అసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశంలో మాట్లాడుతున్న షేక్.జలీల్ అహ్మద్...,**
**ఆసుపత్రి అభివృద్ధి పై పలు అంశాలను కమిటీకి వివరిస్తున్న డాక్టర్ డోమ్ ప్రియా రావు...,**



కోట సెప్టెంబర్ 8 (శ్రీ చక్ర): : కోట ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్ అన్నారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ మైనారిటీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామన్నారు.రోగులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా పనిచేసుకో వాలని సిబ్బందికి తెలియజేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు .అనంతరం ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో పలు విషయాలపై చర్చించుకోవడం జరిగింది.ఆసుపత్రికి పోస్టుమార్టం ఫ్రీజర్ బాక్స్ అవసరం అవ్వడంతో సీనియర్ టీడీపీ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.ఆసుపత్రి కాంపౌండ్ చుట్టూ గుంతలు,గుంతలగా ఉండడం,చెత్త చెదారంతో నిండి ఉండడంతో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్ తరపున మొత్తం పరిశుభ్రంగా ఉండేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు.అదేవిధంగా స్థానిక ఎంపీడీవో దిలీప్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ ల ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసర ప్రాంతం చుట్టూ లైటింగ్ సదుపాయం ఉండేలా హామీ ఇచ్చారు.రోగులకు ఈసిజీ మిషన్ అందుబాటులో ఉండడానికి నూతనంగా కొనాలని కమిటీ సమావేశంలో నిర్ణంచడం జరిగిందని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ డోమ్ ప్రియా రావు తెలిపారు. అంతేకాకుండా ఆసుపత్రిలో అభివృద్ధి కొరకు కావలసిన పలు విషయాలపై కమిటీ సభ్యులకు డాక్టర్ డోమ్ ప్రియా రావు క్షుణ్ణంగా వివరించారు.అంతేకాకుండా ఆసుపత్రి లో పలు అభివృద్ధి పనులను చేసేలా నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,ఎంపిటీసీ లు దారా.సురేష్,షంషుద్దీన్,డాక్టర్ డోమ్ ప్రియా రావు,డాక్టర్ పృథ్వీరాజ్,హెడ్ నర్స్ ఝాన్సీ,హెచ్ డి ఎస్ కమిటీ సభ్యులు దారా.ప్రమీల, బాలసుబ్రమణ్యం,ఎస్ కే.బాబు,ఆసుపత్రి సిబ్బంది రవి,తదితరులు పాల్గొన్నారు.

## కోట షాదీ మంజిల్ లో ఘనంగా సీఐ వెంకట రమణ(గబ్బర్ సింగ్) కు సన్మాన కార్యక్రమం



కోట సెప్టెంబర్ 8 (శ్రీ చక్ర): కోట మండలంలోని స్థానిక షాదీ మంజిల్ లో గతంలో కోట ఎస్సైగా పనిచేసి ప్రస్తుతం సీఐగా పదోన్నతి పొందిన తురకా.వెంకటరమణ( గబ్బర్ సింగ్ )కు ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గూడూరు డివిజన్ స్థాయిలో ఉన్న పలువురు దళిత నాయకులు,వెంకటరమణ (గబ్బర్ సింగ్ )అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని పూలమాలలు,శాలువాలు,బొకేలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా భారీ సంఖ్యలో పాల్గొన్న అభిమానులు తురకా.వెంకట రమణ (గబ్బర్ సింగ్ )తో అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా కోట మండలం కర్లపూడి గ్రామానికి చెందిన కర్లపూడి.రాంబాబు నివాసంలో సీఐ వెంకటరమణకు విందు ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం కోట షాదీ మంజిల్ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో సిఐ వెంకటరమణ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొని తురకా.వెంకటరమణ ను అభినందించి, గతంలో కోట లో ఎస్ ఐ గా పని చేసేటప్పుడు నిజాయితీ బాధ్యతలు నిర్వహించిన పలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,డాక్టర్ ఉయ్యాల. రామకృష్ణ,బీఎస్పీ నాయకులు మీజూరు.మాధవ్,తిరుమూరు కృష్ణయ్య, కర్లపూడి.రాంబాబు,వెంకట రమణయ్య, ఎంబేటి మస్తాన్,కర్లపూడి. దిలీప్,తదితర సీఐ వెంకటరమణ అభిమానులు పాల్గొన్నారు.

# భారత పర్యటనకు ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి.. బలపడనున్న ద్వైపాక్షిక బంధం

న్యూఢిల్లీ:ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు బెజలెల్ స్మోట్రిచ్ భారత్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. రెండు దేశాల మధ్య కొంత కాలం నుంచి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలనే విషయంలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి.ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి భారత పర్యటన సందర్భంగా భాగంగా స్మోట్రిచ్ గాంధీనగర్‌లోని భారతదేశ ప్రపంచ ఆర్థికసేవల కేంద్రాన్ని సైతం సందర్శించనున్నారు.బెజలెల్ స్మోట్రిచ్.. భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌లతో భేటీ కానున్నట్లు అధికారులు చెప్పారు. ఇరుదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించడం, బలమైన, స్థితిస్థాపక పెట్టుబడి వాతావరణాన్ని సృష్టించడం, ప్రపంచ పరిస్థితులు వంటి విషయాలపై ఇరువర్గాల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది.పర్యటన సందర్భంగా బెజలెల్ ఢిల్లీతోపాటు ముంబై, ఇతర ప్రాంతాలను సందర్శించనున్నట్లు తెలుస్తోంది.



# స్పోర్ట్స్ న్యూస్

## కుంబ్లే ముందు ఏడ్చేశా: క్రిస్ గేల్

ముంబై : ఐపీఎల్‌లో క్రిస్ గేల్‌కు ప్రత్యేక స్థానం. పొట్టి ఫార్మాట్ క్రికెట్‌లో అతను తన పవర్ హిట్టింగ్‌తో క్రికెట్ ప్రేక్షకుల్ని థ్రిల్ చేశాడు. పలు ఫ్రాంచైజీల తరపున ఆడుతూ.. భారీ షాట్లతో అతను ఆకట్టుకున్నాడు. అయితే క్రిస్ గేల్ ఓ దశలో డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. పంజాబ్ కింగ్స్ జట్టు తరపున ఆడుతున్న సమయంలో తీవ్ర మనోవేదనకు గురైనట్లు గేల్ చెప్పాడు. శుభంకర్ మిశ్రాకు ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో గేల్ ఈ విషయాన్ని చెప్పాడు. కెరీర్ ముగింపు దశలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపాడు.ఐపీఎల్‌లో అత్యధికంగా 175 రన్స్ చేసిన బ్యాటర్‌గా గేల్ రికార్డు క్రియేట్ చేశాడు. దీంతో పాటు ఎన్నో రికార్డులను అతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ కెరీర్ ఆరంభంలో అతను కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆడాడు. ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సమయంలో అతను రికార్డులు తిరగరాశాడు. కోహ్లీ, డివిల్లీర్స్‌తో కలిసి ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించాడు. కెరీర్ చివరి దశలో అతను పంజాబ్ కింగ్స్ జట్టుకు ఆడాడు. అయితే 2018 నుంచి పంజాబ్ తరపు 41 మ్యాచ్‌లు ఆడి 1339 రన్స్ స్కోర్ చేశాడతను. 2021 మధ్యలోనే అతను ఫ్రాంచైజీ నుంచి తప్పుకున్నాడు. కోవిడ్ నిబంధనల నేపథ్యంలో ఆ టోర్నీ జరిగిన విషయం తెలిసిందే.తన ఐపీఎల్ జర్నీ అకస్మాత్తుగా ముగిసిందని గేల్ తెలిపాడు. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ తన పట్ల అమర్యాదగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. తాను డిప్రెషన్‌లోకి వెళ్లే రీతిలో ఆ జట్టు చేసిందని ఆరోపించాడతను. ఓ సీనియర్‌గా తనకు అక్కడ గౌరవం దక్కలేదన్నాడు. లీగ్ కోసం ఎంతో చేశానని, ఫ్రాంచైజీకి విలువ తీసుకువచ్చానని, కానీ ఆ సమయంలో అగౌరవపరచడం సరికాదు అని గేల్ అన్నాడు. ఓ పిల్లోడిలా చూశారని, ఆ సమయంలో తన జీవితంలో తొలిసారి డిప్రెషన్ ఆలోచనలు వచ్చినట్లు గేల్ చెప్పాడు. తనకు జరిగిన అమర్యాద పట్ల అనిల్ కుంబ్లే ముందు ఏడ్చేసినట్లు తెలిపాడు. కోచ్, ఫ్రాంచైజీ వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ కుంబ్లే ముందు తన బాధను వెలగక్కినట్లు చెప్పాడు. ఆ సీజన్‌లో మొంబై ఇండియన్స్‌తో చివరి మ్యాచ్ ఆడేశానని, అప్పటి పంజాబ్ కెప్టెన్ కేఎల్ రాహుల్ మరో మ్యాచ్ ఆడాలని కోరినా, తాను ఆడలేకపోయినట్లు గేల్ గుర్తు చేశాడు.



## టీమిండియా బలాలు.. బలహీనతలు ఇవే!

ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న ఆసియా కప్ 2025 టోర్నీకి రంగం సిద్ధమైంది. మరో 24 గంటల్లో ఈ మెగా ఆసియా టోర్నీకి తెరలేవనుంది. యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కోసం ఆసియా క్రికెట్ దేశాలు సిద్ధమయ్యాయి. ఆతిథ్య యూఏఈతో పాటు భారత్, పాకిస్థాన్, ఒమన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్‌లు బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానున్నాయి.సెప్టెంబర్ 10న(బుధవారం) ఆతిథ్య యూఏఈతో జరిగే తొలి మ్యాచ్‌తో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. సెప్టెంబర్ 14(ఆదివారం) దాయాదీ పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. సెప్టెంబర్ 19న ఒమనతో ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. సెప్టెంబర్ 20 నుంచి సూపర్ -4 మ్యాచ్‌లు జరగనుండగా.. సెప్టెంబర్ 28న జరిగే ఫైనల్‌తో ఈ టోర్నీకి తెరపడనుంది.ఇప్పటికే ఈ టోర్నీ కోసం యూఏఈ చేరుకున్న సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. ఈ టోర్నీలో టీమిండియానే హాట్‌ఫేవరేట్‌గా కనిపిస్తున్నా... పొట్టి ఫార్మాట్‌లో ఎవర్నీ తక్కువ అంచనా వేయలేం. దాయాదీ పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌ల నుంచి భారత్‌కు గట్టి పోటీ ఎదురువ్వనుంది. ఈ క్రమంలోనే భారత జట్టు బలాలు, బలహీనతలపై ఓ లుక్కేద్దాం.గతేడాదిగా టీ20 ఫార్మాట్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అంతేకాకుండా ఈ ఫార్మాట్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫియర్‌లెస్ గేమ్‌తో బ్యాటింగ్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. విధ్వంసకర బ్యాటింగ్‌తో నిలకడగా 250 ప్లస్ రన్స్ చేసింది. యూఏఈలో పిచ్‌లు కఠినంగా ఉన్నా.. బ్యాటింగ్‌కు ప్రతికూలమైనా.. భారీ స్కోర్లు నమోదు చేసే సత్తా సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టుకు ఉంది. శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో టీమిండియా బ్యాటింగ్ మరింత బలోపేతమైంది. ఐపీఎల్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చిన గిల్.. సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. దుబాయ్ వంటి స్లో వికెట్‌లపై కూడా గిల్ రాణించగలడు.భారత బౌలింగ్ విభాగం కూడా పటిష్ఠంగా ఉంది. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో పేస్ విభాగం మరింత బలోపేతమైంది. అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా ఉండనున్నాడు. వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌తో స్పిన్ విభాగం కూడా పటిష్ఠంగా ఉంది. యూఏఈ వేదికగానే జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో వరుణ్ చక్రవర్తీ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ రూపంలో పార్ట్ టైమ్ బౌలర్లు కూడా జట్టుకు అందుబాటులో ఉన్నారు.టీమిండియా టీ20 ఫార్మాట్ ఆడి చాలా రోజులైంది. సరైన మ్యాచ్ ప్రాక్టీస్ లేదు. ఐపీఎల్ తర్వాత ఈ ఫార్మాట్‌లో భారత ఆటగాళ్లు ఆడలేదు. టీమిండియా టాప్ ఆర్డర్ ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉన్నప్పటికీ.. మిడిలార్డర్‌లో ఎవర్ని ఆడిస్తారు? అనేది ప్రశ్నార్థకంగా మారింది. సంజూ శాంసన్, తిలక్ వర్మ, రింకూ సింగ్, శివమ్ దూబేల్లో ఎవర్నీ ఆడిస్తారు? అనేదానిపై స్పష్టత లేదు. అంతేకాకుండా ఎనిమిదో స్థానంలో ఎవర్నీ ఆడించాలనేది సూర్యకుమార్ యాదవ్, గౌతమ్ గంభీర్‌కు తలనొప్పిగా మారింది. ఎక్స్‌ట్రా బ్యాటర్ తీసుకుంటే.. బౌలింగ్ బలహీనం కానుంది. బౌలర్‌ను తీసుకుంటే బ్యాటింగ్ డెప్త్ మిస్ కానుంది. హై రిస్క్ బ్యాటింగ్ అప్రోచ్ కలిగిన భారత్‌కు ఎక్స్‌ట్రా బ్యాటర్ ఉండటమే ఉత్తమం.




## అందుకే ఈ ఘోర పరాజయం.. ఈ ఓటమి మరీ దారుణం: సౌతాఫ్రికా హెడ్ కోచ్

వన్డే క్రికెట్ చరిత్రలోనే సౌతాఫ్రికా అత్యంత ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 54 ఏళ్ల వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత దారుణంగా ఓడిన జట్టుగా సౌతాఫ్రికా చెత్త రికార్డును నమోదు చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఆఖరి వన్డేలో సౌతాఫ్రికా 342 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. వన్డేల్లో పరుగుల పరంగా ఇంత భారీ తేడాతో ఓడిన జట్టు సౌతాఫ్రికా మాత్రమే. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో అసాధారణ ప్రదర్శనతో విజయాన్నందుకొని ఇంగ్లండ్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్ గెలుచుకుంది. అలాంటి ఆఖరి వన్డేలో 72 పరుగులకే ఆలౌటైంది.ఈ పరాజయంపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ శుక్రి కాన్రాడ్ ఆవేదన వ్యక్తం చేశాడు. తొలి రెండు వన్డేల్లో గెలిచి ఆఖరి మ్యాచ్‌లో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవడం అత్యంత దారుణమని అసహనం వ్యక్తం చేశాడు. సిరీస్ గెలిచామనే ఉదాసీనతే తమ ఘోర ఓటమికి కారణమని చెప్పుకొచ్చాడు.'ఈ ఘోర పరాజయానికి ఎలాంటి సాకులు లేవు. ఈ రోజు మేము బాగా ఆడలేదు. ఇంగ్లండ్ వంటి టాప్ టీమ్‌తో ఆడేటప్పుడు సరిగ్గా ఆడకపోతే మన బలహీనతలు బయటపడుతాయి. ఆస్ట్రేలియాలో కూడా ఇలాగే జరిగింది. అక్కడ కూడా సిరీస్‌ను 2-0తో గెచుకున్న తర్వాత ఆఖరి వన్డేలో 400 పరుగులకు పైగా సమర్పించుకున్నాం.ఇలాంటి మ్యాచ్‌ల్లో మేము పేలవ ప్రదర్శన చేస్తున్నాం. ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదు. ఈ ఓటమి కొంచెం ఇబ్బందికరంగానే ఉంది. బహుశా మా ఆగాళ్లు సిరీస్ గెలిచామనే ఉదాసీనతో ఆడినట్లున్నారు. ఫీల్డింగ్ కూడా మా స్థాయికి తగ్గట్లు లేదు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌పై ఫోకస్ పెట్టాం. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకాలను ఈ సిరీస్ నుంచి ప్రారంభిస్తాం. ఈ వన్డే సిరీస్‌లో ఘోర పరాజయం ఎదురైనా.. మాకు అనేక సానుకూలంశాలు ఉన్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో అనుభవం లేని ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన చేశారు.'అని శుక్రి కాన్రాడ్ చెప్పుకొచ్చాడు.




## ట్రై సిరీస్ ఫైనల్లో హ్యాట్రిక్ తీసిన పాకిస్థానీ బౌలర్




షార్జా: ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన యూఏఈ టీ20 ట్రై సిరీస్ ఫైనల్లో పాకిస్థానీ బౌలర్ మొహమ్మద్ నవాజ్ హ్యాట్రిక్ తీశాడు. ఈ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై 75 రన్స్ తేడాతో పాకిస్థాన్ విక్టరీ కొట్టింది. ఆ జట్టు బౌలర్ నవాజ్ తన స్పిన్ మంత్రంతో ఆఫ్ఘన్‌ను కట్టడి చేశాడు. ఫైనల్లో 19 రన్స్ ఇచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడుతను. 142 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆఫ్ఘన్ జట్టు 15.5 ఓవర్లలో 66 రన్స్‌కే ఆలౌటైంది. పాక్ జట్టులో ఫకర్ జమాన్ 27 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆఫ్ఘన్ కెప్టెన్ రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీసుకున్నాడు.పాక్ స్పిన్నర్ నవాజ్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో చివరి రెండు బంతులకు వికెట్లు తీసుకున్నాడు. దార్విశ్ రసూలీ, అజ్మతుల్లా ఓమర్‌జాయి వికెట్లను తీశాడతను. అయితే ఆ తర్వాత ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో తొలి బంతికే ఇబ్రహీమ్ జద్రాన్‌ను ఔట్ చేసి తన ఖాతాలో హ్యాట్రిక్ వేసుకున్నాడతను. టీ20ల్లో హ్యాట్రిక్ తీసిన మూడవ పాకిస్థానీ బౌలర్‌గా నవాజ్ నిలిచాడు. గతంలో ఫహీమ్ అష్రఫ్, మొహమ్మద్ హస్నైన్ హ్యాట్రిక్ తీశారు.

## యూఎస్ ఓపెన్ మెన్స్ సింగిల్స్ టైటిల్ విజేతగా అల్కరాజ్



యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాజ్ నిలిచాడు. టాప్‌సీడ్ యానిక్ సిన్నర్ తో హోరాహోరీగా సాగిన ఫైనల్లో 6-2, 3-6, 6-1, 6-4 తేడాతో విజయం సాధించాడు. దీంతో అల్కరాజ్ మళ్లీ ప్రపంచ నంబర్ 1 స్థానం దక్కించుకున్నాడు. మొత్తం 2.42 గంటల పాటు సాగిన నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ మ్యాచ్‌లో తొలిసెట్‌ను ఈజీగా నెగ్గిన అల్కరాస్.. రెండో సెట్‌లో సిన్నర్ పైచేయి సాధించాడు. మళ్లీ తేరుకున్న 22 ఏండ్ల స్పెయిన్ సంచలనం మూడో సెట్‌లో విజృంభించి 6-1 తేడాతో 24 ఏండ్ల ఇటలీ స్టార్‌ను మట్టికరిపించాడు. కీలక నాలుగో సెట్‌లో కూడా 6-2తో పైచేయి సాధించిన అల్కరాజ్ విజేతగా నిలిచాడు. దీంతో రెండో సారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను దక్కించుకున్నాడు. మొత్తంగా అతనికిది ఆరో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2022లో తొలిసారిగా యూఎస్ ఓపెన్‌ను దక్కించుకున్న అల్కరాజ్.. మళ్లీ మూడేండ్ల తర్వాత ఆ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబూల్డన్ తర్వాత ముచ్చటగా మూడోసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో ఇరువురు ఆటగాళ్లు పోటీపడ్డారు. ఫ్రెంచ్ ఓపెన్‌ను అల్కరాజ్ గెలుచుకోగా, వింబుల్డన్‌ను సిన్నర్ సొంతం చేసుకున్నాడు. ఈ విజయంతో ఒకే ఏడాదిలో అల్కరాస్ రెండు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు నెగ్గినట్లయింది. 2024 నుంచి ఎనిమిది మ్యాచ్‌లలో ఈ ఇద్దరు ఆటగాళ్లు తపడగా ఆరింటిలో సిన్నర్ గెలువగా, అల్కరాజ్ రెండింటిలో మాత్రమే విజయం సాధించాడు. అవికూడా ఫైనల్స్ కావడం గమనార్హం.

## దుమ్మురేపిన తెలుగు టైటాన్స్.. గట్టెక్కిన ఢిల్లీ!

ప్రొకబడ్డీ లీగ్ సీజన్ 12లో తెలుగు టైటాన్స్ దుమ్మురేపుతోంది. ఓటమితో ఈ టోర్నీని ప్రారంభించిన తెలుగు టైటాన్స్ వరుసగా రెండు విజయాలను నమోదు చేసింది. కెప్టెన్ విజయ్ మాలిక్(11), ఆల్‌రౌండర్ భరత్ హుడా(12) అసాధారణ ప్రదర్శనతో తెలుగు టైటాన్స్ విజయాల బాటపట్టింది. ఆదివారం వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 44-34 తేడాతో బెంగాల్ వారియర్స్‌ను చిత్తు చేసింది.విజయ్ మాలిక్, భరత్ హుడాతో పాటు ఛేతన్ సాహు(5), డిఫెండర్ అంకిత్(5) మెరుగైన ప్రదర్శన చేశారు. బెంగాల్ వారియర్స్ కెప్టెన్ దేవాంక్(13), డిఫెండర్స్ నితీష్ కుమార్(6), ఆషిష్(5) రాణించినా ఫలితం లేకపోయింది. మరో ఎండ్‌లో వారికి సహకారం లభించలేదు.మ్యాచ్ ఆరంభం నుంచే తెలుగు టైటాన్స్ ఆధిపత్యం చెలాయించింది. మ్యాచ్ తొలి రైడ్‌లోనే దేవాంక్‌ను పట్టేసి పాయింట్స్ ఖాతా తెరిచింది. అదే జోరులో బెంగాల్ వారియర్స్‌ను ఆలౌట్ చేసింది. దాంతో ఫస్టాఫ్ ముగిసే సరికి తెలుగు టైటాన్స్ 23-14 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లో బెంగాల్ వారియర్స్ పుంజుకున్నా.. తెలుగు టైటాన్స్ ఆధిక్యాన్ని కాపాడుకుంది. ఇరు జట్లు చెరోసారి ఆలౌటయ్యాయి. కానీ ఫస్టాఫ్‌లో లభించిన భారీ ఆధిక్యం తెలుగు టైటాన్స్‌కు కలిసొచ్చింది.ఉత్కంఠగా సాగిన రెండో మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 36-35 తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఓడించింది. ఆఖరి రైడ్‌లో జైపూర్ రైడర్ నితిన్ కుమార్ చేసిన తప్పిదం ఆ జట్టు కొంపముంచింది. మ్యాచ్ చివరి రైడ్‌లో నితిన్ కుమార్ పాప్ లైన్ క్రాస్ చేయకుండానే వెనుదిరిగాడు. దాంతో సూపర్ ట్యాకిల్ కింద దబాంగ్ ఢిల్లీకి రెండు పాయింట్స్ లభించాయి. నితిన్ కుమార్ తప్పిదంతో దబాంగ్ ఢిల్లీ ఒక్క పాయింట్ తేడాతో గెలిచింది. ఈ ఆఖరి రైడ్‌లో నితిన్ కుమార్ పాప్ లైన్ క్రాస్ చేసినా.. జైపూర్ పింక్ పాంథర్స్ గెలిచేది. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది. మ్యాచ్ ఒత్తిడిని తట్టుకోలేకనే నితిన్ కుమార్ ఈ తప్పిదం చేశాడు.విచిత్రం ఏంటంటే జైపూర్ పింక్ పాంథర్స్ తరపున టాప్ స్కోరర్ నితిన్ కుమార్(14) కావడం విశేషం. అతనికి తోడుగా సాహిత్ సత్వాల్ రాణించాడు. దబాంగ్ ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ 21 పాయింట్స్‌తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ ఆరంభం నుంచి జైపూర్ పింక్ పాంథర్స్ ఆధిపత్యం చెలాయించింది. ఫస్టాఫ్‌లో ఢిల్లీని ఒకసారి ఆలౌట్ చేసిన జైపూర్ ఫస్టాఫ్ ముగిసే సమయానికి 20-15తో ఆధిక్యంలో నిలిచింది.



# షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి!



నేడు మనం అనుసరిస్తున్న జీవనశైలితో మధుమేహం మామూలే కాదు, వ్యాధి రోజురోజుకూ పెరుగుతోంది. అధిక రక్త చక్కెర స్థాయిలు గుండెపోటు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధి లేదా అనేక ఇతర తీవ్రమైన అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతాయి. మధుమేహం పూర్తిగా నయం కాదు, కానీ సరైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా దీనిని నియంత్రించవచ్చు. డయాబెటిక్ పేషెంట్లు తినేవాటిలో, త్రాగే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. స్వీట్లను తగ్గించడమే కాదు, మీరు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ప్రతి ఆహారం గురించి అవగాహన ఉండాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారంలో దూరంగా ఉండవలసిన కొన్ని ఆహారపదార్థాల గురించి ఈరోజు కథనం. ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయిఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి వైట్ గ్రెయిన్ వైట్ బ్రెడ్, పాస్తా మరియు బియ్యం శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్‌లకు ఉదాహరణలు. ప్రాసెసింగ్ సమయంలో ఫైబర్స్ తొలగించబడతాయి. ఫలితంగా, ఈ ఆహారాలు మీ రక్తంలో చక్కెర స్థాయిలను నేరుగా ప్రభావితం చేస్తాయి. రుచిగల పెరుగు సాధారణ పెరుగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. కానీ పెరుగులోని వివిధ రుచులు అస్సలు ఆరోగ్యకరమైనవి కావు. సువాసనగల పెరుగులను సాధారణంగా కొవ్వు లేని లేదా తక్కువ కొవ్వు పాలతో తయారు చేస్తారు మరియు కార్బోహైడ్రేట్లు మరియు చక్కెరలు అధికంగా ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.: మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటం మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి?పానీయాలు చక్కెర పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ రకమైన పానీయాలలో అదనపు చక్కెర ఉంటుంది, అలాగే ప్రోటీన్, కొవ్వు లేదా ఫైబర్ ఉండదు. బంగాళదుంపలు బంగాళదుంపలు ఎక్కువగా తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బంగాళదుంపలు అధిక ఉప వర్గానికి చెందినవి. సోడా డబ్బా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచినట్లే, ఒక కప్పు బంగాళదుంపలు కూడా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచ ుతాయి. తీపి అల్పాహారం తృణధ ాన్యాలు మధుమేహ వ్యాధిగ్రస్తుల ు అల్పాహారంగా స్వీట్లు తినకూడదు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి. తీపి అల్పాహారం తృణధ ాన్యాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు అల్పాహారంగా స్వీట్లు తినకూడదు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి. పండ్లు అత్తిపండ్లు, ద్రాక్ష, మామిడి, చెర్రీస్ మరియు అరటిపండ్లు కార్బోహైడ్రేట్లు మరియు ఫ్రక్టోజ్ అని పిలువబడే సహజ చక్కెరలను కలిగి ఉంటాయి, ఈ పండ్లు త్వరగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఖచ్చితంగా మంచివి కావు. కాబట్టి వీటిని తక్కువగా తినడం లేదా తినకపోవడమే మంచిది. వోట్ మిల్క్ ఓట్ మిల్క్‌లో మాల్టోస్ అనే నిర్దిష్ట రకం చక్కెర ఉంటుంది, ఇది అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇతర రకాల కార్బోహైడ్రేట్ల మాదిరిగా కాకుండా, మాల్టోస్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది.

# మీ ముఖం తాజాదనంతో మెరిసిపోవడానికి పుదీనాను ఇలా ఉపయోగించండి...



చర్మ సంరక్షణ కోసం పుదీనాను ఉపయోగించడం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పుదీనా ఆహారంలో మాత్రమే కాకుండా చర్మం మరియు జుట్టు సంరక్షణలో కూడా ఉపయోగించే ఒక అద్భుత పదార్థం. ఇది మీ శరీరం, చర్మం మరియు జుట్టుకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పుదీనా జీర్ణక్రియలో సహాయపడుతుంది మరియు ఎసిడిటీని తొలగిస్తుంది. నిర్దిష్ట ఫైటోకెమికల్స్ ఉనికి పుదీనా ఆకుల యొక్క చికిత్సా ప్రయోజనాలకు కారణమవుతుంది. ఈ ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్ మరియు కెరోటినాయిడ్లు సహజంగా లభించే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మీ చర్మానికి అద్భుతాలు చేస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యను కూడా ఎఫెక్టివ్ గా తొలగిస్తుంది. పుదీనా ఆకుల యొక్క శక్తివంతమైన శోథ నిరోధక ప్రభావాలు పొడి, దురద చర్మం మరియు కోతలు, గాయాలు మరియు దోమల కాటులను సమర్థవంతంగా నయం చేస్తాయి.పుదీనా యొక్క ఈ అద్భుతమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు మీరు తెలుసుకోబోతున్నారు. మెరిసే చర్మం కోసం దీన్ని ఉపయోగించే కొన్ని అద్భుతమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి. మొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండిమొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి రోజ్ వాటర్ ఇలా ఉపయోగించండి పుదీనా మరియు అరటిపండు ఫేస్ ప్యాక్ అరటిపండ్లలో విటమిన్లు, పొటాషియం, అమైనో ఆమ్లాలు, జింక్ మరియు చర్మానికి పోషణ మరియు తేమను అందించే ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి డ్యామేజ్‌ని నివారిస్తాయి మరియు మొటిమల మచ్చలను కవర్ చేస్తాయి. ఈ ఫేస్ ప్యాక్‌లో పుదీనా ఉంటుంది. ఇది చర్మం యొక్క ఆరోగ్యాన్ని మరియు స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది, ఇది మెరుస్తూ ఉంటుంది. ఎలా ఉపయోగించాలి?: పండిన అరటిపండు తొక్క తీసి ముక్కలుగా కోయాలి. వాటికి కొన్ని పుదీనా ఆకులను వేసి మెత్తగా రుబ్బాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల పాటు ఉంచి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. పుదీనా టోనర్ మీ ముఖం నిస్తేజంగా మరియు అలసిపోయిన చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు పుదీనా టోనర్ ఒక పర్ఫెక్ట్ హోం రెమెడీ. ఇది మీ చర్మాన్ని పునరుజ్జీవింపజేసి కాంతివంతం చేస్తుంది. ఎలా ఉపయోగించాలి?: ఒక కప్పు పుదీనా ఆకులను తరిగి పక్కన పెట్టుకుని పుదీనా టోనర్‌ని తయారు చేసుకోవాలి. ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, తరిగిన పుదీనా ఆకులను వేసి, మూతతో కప్పి, మంటను ఆపివేయండి. నీరు చల్లారిన తర్వాత, దానిని వడకట్టి శుభ్రమైన, పొడి బాటిల్‌లో నిల్వ చేసి టోనర్‌గా ఉపయోగించండి. పుదీనా మరియు ముల్తానీ మిట్టి చర్మానికి అనుకూలమైన పదార్థాలతో సమృద్ధిగా ఉన్న ముల్తానీ మిట్టి వేసవి మరియు వర్షాకాలం వల్ల వచ్చే మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. చమురును నియంత్రించడానికి ఇది ఉత్తమమైన ఉత్పత్తులలో ఒకటి. ముల్తానీ మిట్టిని పుదీనా ఆకులతో కలిపి తింటే రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ఈ పుదీనా ఫేస్ ప్యాక్ మీ చర్మానికి పోషణనిస్తుంది మరియు అదనపు జిడ్డును తొలగిస్తుంది. ఇది మీ చర్మం యొక్క తేమ సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడే తేనె మరియు పెరుగును కలిగి ఉంటుంది. ఎలా ఉపయోగించాలి?: ఒక టీస్పూన్ పెరుగులో ఒక టీస్పూన్ ముల్తానీ మిట్టి కలపాలి. పుదీనా ఆకులను గ్రైండ్ చేసి అందులో వేయాలి. కొన్ని చుక్కల తేనె వేసి అన్నింటినీ బాగా కలపాలి. ఈ ఫేస్ ప్యాక్‌ని మీ ముఖంపై 15 నిమిషాల పాటు అప్లై చేయండి. అప్పుడు, మీ ముఖాన్ని నీటితో కడగాలి. పుదీనా మరియు రోజ్‌వాటర్ సీరం ఎర్రబడిన చర్మాన్ని ఓదార్పు చేయడానికి ఉత్తమమైన పదార్థాలలో ఒకటి రోజ్ వాటర్. మరోవైపు, గ్లిజరిన్ యొక్క మాయిశ్చరైజింగ్ లక్షణాల ద్వారా మీ చర్మం యొక్క రూపాన్ని మెరుగుపరుస్తుంది. పుదీనా ఆకులు మొటిమలను నయం చేయడంలో సహాయపడతాయి మరియు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. మీరు ఈ పదార్థాలన్నింటినీ మిళితం చేసినప్పుడు, మీరు ఏదైనా చర్మ సమస్యకు ఆచరణాత్మకంగా చికిత్స చేయగల శక్తివంతమైన ఫేస్ సీరమ్‌ను సృష్టించవచ్చు. ఈ లైట్ ఫేస్ సీరమ్ యొక్క రోజువారీ ఉపయోగం ఆరోగ్యకరమైన, సమస్య లేని చర్మాన్ని నిర్వహించడానికి సిఫార్సు చేయబడింది. ఎలా ఉపయోగించాలి? 8-10 పుదీనా ఆకులను పేస్ట్‌లా గ్రైండ్ చేసి, ఆ పేస్ట్‌ను గాజు పాత్రకు బదిలీ చేయండి. దానికి 10 మి.లీ రోజ్ వాటర్ కలపండి. దానికి 7-8 చుక్కల గ్లిజరిన్ వేసి బాగా కలపాలి. మిశ్రమాన్ని శీతలీకరించండి మరియు అన్నింటినీ కలిపి ఉంచండి. మరుసటి రోజు కంటెంట్‌లను వడకట్టి, అన్నింటినీ శుభ్రమైన సీసాలోకి బదిలీ చేయండి. మీ చర్మం చికాకుగా మరియు పొడిగా అనిపించినప్పుడల్లా ఈ సీరమ్‌ను మీ ముఖంపై' స్ప్రే చేసుకోండి

# 'సూపర్‌ఫుడ్' ఏలకులు ఆకలిని పెంచుతాయి, కొవ్వును కాల్చేస్తాయి, పొట్ట కరిగిపోతుంది: అధ్యయనం

మన వంటగదిలో లభించే మొత్తం మసాలా దినుసులు ఎంత ప్రయోజనకరమైనవి, వాటి గురించి మీలో చాలా మందికి తెలుసు మరియు కొంతమందికి తెలియకపోవచ్చు. చిన్న ఏలకులు చెప్పడానికి ఒక చిన్న మసాలా కానీ దాని వాసన ఆహారాన్ని చాలా రుచిగా చేస్తుంది. ఏలకులు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన మసాలా మరియు ఒక వెచ్చని మూలికా రుచి మరియు యూకలిప్టస్, పుదీనా మరియు మిరియాలు మిళితం చేసే సువాసనను కలిగి ఉంటుంది. చిన్న ఏలకులను ఆకుపచ్చ ఏలకులు అని కూడా పిలుస్తారు మరియు సాధారణంగా మనం దీనిని ఖీర్, బిర్యానీ, కూర లేదా టీలో సమృద్ధిగా ఉపయోగిస్తాము. ఈ సుగంధ మసాలా వంటకాలకు రిఫ్రెష్ రుచిని జోడించడమే కాకుండా, వాటిని ఒక స్థాయిలో ఆరోగ్యకరమైనదిగా చేస్తుంది. ఏలకులు ఆరోగ్యాన్ని పెంపొందించే ముఖ్యమైన నూనెలను కలిగి ఉంటాయి. అదనంగా, ఇది యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జీర్ణ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఏలకులు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యకరమైన లక్షణాలతో నిండి ఉంది. ఏలకులు కూడా బరువు తగ్గడంలో సహాయపడతాయని తేలింది. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? ఆఐ పబ్లిషింగ్ ద్వారా హీలింగ్ ఫుడ్స్ అనే పుస్తకం ప్రకారం, "జీర్ణసంబంధమైన సహాయం, తరచుగా మూత్రవిసర్జన చేయడంలో ప్రయోజనకరమైనది మరియు శరీర కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగించడానికి సహాయపడుతుంది." అజీర్ణం, మలబద్ధకం మరియు నీరు నిలుపుదల వంటి పరిస్థితులను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది, ఏలకులు ఒక ముఖ్యమైన బరువు తగ్గించే మసాలా. ఇలాంటి పరిస్థితులను అరికట్టాలంటే రోజూ యాలకుల నీటిని తాగడం ఉత్తమమైన మార్గాలలో ఒకటిగా చెప్పబడింది. మీరు దీన్ని మీ ఆహారంలో ఎందుకు చేర్చుకోవాలి మరియు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గడానికి దీన్ని ఎలా ఉపయోగించాలో మేము మీకు చెప్తాము.

# ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి



మద్యపానం ఆరోగ్యానికి మంచిది కాదు, మేము మద్యపానాన్ని ప్రోత్సహించడం లేదు. చాలా మంది మద్యం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా తాగుతుంటారు. మితంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం కాదని ఓ అధ్యయన నివేదిక చెబుతోంది. కానీ అతిగా తాగితే శరీరానికి హాని కలుగుతుంది. ఆల్కహాల్ తాగే ముందు కొన్ని ఆహారాలు తినడం వల్ల ఆల్కహాల్ శరీరాన్ని అధిగమించకుండా నిరోధించవచ్చు. ఆ ఆహారాలు ఏమిటో చూద్దాం:షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి!ఆతిజీఎవబివబటతివబి: షుగర్ పేషెంట్లు ఈ రోజు నుండి మీరు తినే ఫుడ్స్ లో ఈ 7 ఆహారాలను మినహాయించాలి! గుడ్డు ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. ఆల్కహాల్ తాగే ముందు గుడ్లు తినడం మంచిది. కడుపు నిండితే ఆల్కహాల్ తీసుకోవడం తగ్గుతుంది. అలాగే ఖాళీ కడుపుతో సేవిస్తే త్వరగా నిండుగా ఉండడంతో పాటు శరీర సమతుల్యత కోల్పోయి మృదువుగా మారుతుంది. ఓట్స్ ఓట్స్ తినడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్ తినడం వల్ల ఆల్కహాల్ కాలేయాన్ని ప్రభావితం చేయకుండా నిరోధించవచ్చు, కానీ మితంగా మాత్రమే. అరటిపండు అరటిపండ్లు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను నివారిస్తాయి. ఆల్కహాల్ తాగడం వల్ల శరీరంలోని నీటిశాతం తగ్గుతుంది మరియు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది, ఇది జరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలుజపుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలు సాల్మన్ సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇది ఆల్కహాల్ యొక్క ప్రతికూల ప్రభావాలను నివారిస్తుంది. సాల్మన్ చేపలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది, ఇది ఆల్కహాల్ శరీరం త్వరగా గ్రహించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. పెరుగు సాధారణంగా ఆల్కహాల్ తాగేటప్పుడు పెరుగును తినరు, కానీ పెరుగు తీసుకోవడం వల్ల శరీరంపై ఆల్కహాల్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను నివారించవచ్చు. బెర్రీలు మద్యం సేవించే ముందు బెర్రీలు తినాలి. దీంతో శరీరంలో డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? ద్రాక్షపండు మద్యం సేవించే ముందు ద్రాక్షపండు తినడం మంచిది. ఇది ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుంది. పుచ్చకాయ మరియు కీరదోసకాయ ఆల్కహాల్ తాగే ముందు పుచ్చకాయ మరియు కీరకాయలను తింటే మంచిది, ఇది శరీరంలో నీటి శాతం మెయింటెయిన్ చేయడానికి సహాయపడుతుంది. అలాగే శరీరానికి పోషకాలు అందుతాయి.

# మాంసాహారులా..? అయితే మీ ఆహారంలో మటన్ ఎక్కువగా చేర్చుకోండి ఎందుకంటే ఇందులో లాభాలు చాలా ఉన్నాయి!!

మాంసాహార ఆహారాలలో మటన్ ఆరోగ్యకరమైనది. మరియు మటన్ కూడా అత్యంత ప్రజాదరణ పొందిన మాంసాహార ఆహారం. మటన్ తినడం వల్ల శరీరంలోని అనేక సమస్యలు నయమవుతాయి. ముఖ్యంగా కాన్పు సమస్యలు, అంగస్తంభన సమస్యలు ఉన్నవారు చికెన్ మానేసి మటన్ తినడం మంచిది. దీనికి ప్రధాన కారణం మటన్‌లో విటమిన్ బి1, బి2, బి3, బి9, బి12, ఇ, కె, కోలిన్, ప్రోటీన్లు, మంచి కొవ్వులు, అమినో యాసిడ్లు, మాంగనీస్, కాల్షియం, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్, సెలీనియం వంటి మినరల్స్ ఉంటాయి. మరియు ఎలక్ట్రోలైట్స్ సోడియం, పొటాయం ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మొదలైన వాటిలో కూడా సమృద్ధిగా ఉంటుంది.ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయిఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది, శరీరంలో విషాన్ని తొలగిస్తాయి మటన్ లో ఇన్ని న్యూట్రీషియన్స్ ఉంటే.. తింటే ఎన్ని లాభాలు వస్తాయో ఒక్కసారి ఆలోచించండి. సరే, ఇప్పుడు మటన్ తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో చూద్దాం. గుండె బలపడుతుంది మటన్ గుండెను బలపరుస్తుంది. మటన్‌లో సంతృప్త కొవ్వు తక్కువగా ఉంటుంది మరియు అసంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలు:పుల్లటి పెరుగు త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది!కానీ ఎలాతినాలి?ఇక్కడ కొన్నిచిట్కాలు కొలెస్ట్రాల్ స్థాయిలు మటన్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరంలోని మంచి కొవ్వుల నాణ్యతను పెంచుతాయి మరియు చెడు కొవ్వులను తొలగిస్తాయి. కాబట్టి మటన్ తింటే శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను దూరం చేసుకోవచ్చు. మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి?ఖీవలవతీబవ ఆతిజీఎవబివబ: మధుమేహాన్ని రివర్స్ చేయడానికి జీవనశైలి మార్పులు ఏమిటి? బరువును తగ్గిస్తుంది త్వరగా బరువు తగ్గాలనుకునే వారు మటన్ తినడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులోని ప్రోటీన్ ఆకలిని అరికట్టి, ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. మరియు ఇందులో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండటం వల్ల బరువు పెరగకుండా చేస్తుంది. గర్భిణీ స్త్రీలకు మంచిది గర్భధారణ సమయంలో మహిళలు రక్తహీనతకు గురవుతారు. కాబట్టి గర్భిణీలు మటన్ తింటే అందులోని ఐరన్ హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి శరీరంలో రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది ముఖ్యంగా గర్భాశయంలో సాధారణ రక్త ప్రసరణకు దారితీస్తుంది. క్యాన్సర్‌ను నివారిస్తుంది మీరు మటన్ తింటే, ఇందులో బి విటమిన్లు, సెలీనియం మరియు కోలిన్ ఉంటాయి, ఇవి శరీరాన్ని ఎలాంటి క్యాన్సర్ నుండి కాపాడతాయి. పురుషులను బలపరుస్తుంది మటన్‌లో టార్పెడో మరియు బైల్ వాటర్ ఉంటాయి. ఇవి పురుషుల వంధ్యత్వ సమస్యలను నయం చేస్తాయి. ఇక మగవారు మటన్ ఎక్కువగా తింటే శారీరక బలం కూడా పెరుగుతుంది. బహిష్టు నొప్పి మటన్ లో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో మంచి నాణ్యమైన రక్తాన్ని ప్రోత్సహిస్తుంది మరియు అంతర్గత గాయాలను నివారిస్తుంది. ముఖ్యంగా మహిళలు మటన్ ఎక్కువగా తింటే బహిష్టు సమయంలో తీవ్రమైన నొప్పి రాకుండా చూసుకోవచ్చు. మధుమేహాన్ని నయం చేస్తుంది క్రమం తప్పకుండా మటన్ తింటే అందులోని పోషకాలు మధుమేహాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా మటన్ తినడం ద్వారా టైప్-2 మధుమేహాన్ని నివారించవచ్చు. జీవక్రియను పెంచుతుంది మటన్ లో ఉండే నియాసిన్ అనే విటమిన్ శరీరంలోని జీవక్రియను పెంచి శక్తిని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది మటన్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ మరియు ఇతర పదార్థాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వారానికి రెండు సార్లు మటన్ తింటే మీ శరీరంలో సానుకూల మార్పు కనిపిస్తుంది. మెదడుకు మంచిది విద్యార్థులకు చికెన్ కంటే ఎక్కువ మటన్ ఇస్తే మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఫలితంగా పిల్లలు చదువులో రాణిస్తారు. ఒత్తిడిని దూరం చేస్తుంది మీరు చాలా ఒత్తిడిలో ఉన్నప్పుడు, మటన్ తినడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు మరియు మీరు మంచి అనుభూతి చెందుతారు.






# వాణీ విశ్వనాథ్ కూతుర్ని చూశారా..



సినీ ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలిగిన తర్వాత.. తమ తదనంతరం తమ వారసులకి కూడా ఇండస్ట్రీలో అదే హోదా కల్పించాలని సెలబ్రిటీలు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.. అందులో భాగంగానే వారసులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ.. తమ బాధ్యతను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత సక్సెస్ అందుకోవడం అనేది ఆ వారసులపైనే ఆధారపడి ఉంటుంది. నిజానికి వారసులకు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వడానికి ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉపయోగపడినా నిలదొక్కుకోవడానికి మాత్రం సొంత ప్రతిభ, అదృష్టం కలిసి రావాలి. అప్పుడే తమకంటూ ఒక ఇమేజ్ లభిస్తుంది. ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు..అందులో కొంతమంది గ్లోబల్ స్టార్ గా మారితే.. మరికొంతమంది పత్తా లేకుండా పోయారు. ఇదిలా ఉండగా ఇప్పుడు ఒక సీనియర్ హీరోయిన్ కూతురు మాత్రం తెలుగులో భారీ క్రేజ్ సొంతం చేసుకుంది..తన అందాలతో ప్రేక్షకులను అలరిస్తోంది కూడా ఆమె ఎవరో కాదు ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన హీరోయిన్ వాణి విశ్వనాథ్ కూతురు. ఒకప్పుడు వాణీ తెలుగు, మలయాళం చిత్రాలలో దాదాపు అందరి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. అలాంటి ఈమె ఇప్పుడు తన కూతుర్ని ఇండస్ట్రీకి పరిచయం చేసింది. వాణీ విశ్వనాథ్ కూతురు ఇప్పటికే మూడు తెలుగు సినిమాలలో నటించగా.. ఇప్పుడు మరో నాలుగో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ంశ్రీబనీ ఖీవజీట - 500 ఎకరాల ఆస్తిపరుడు చివరకు కమెడియన్ గా! ఆమె ఎవరో కాదు వర్షా విశ్వనాథ్. వాణి విశ్వనాథ్ చెల్లెలు ప్రియా విశ్వనాథ్ కుమార్తెనే ఈ ముద్దుగుమ్మ. 2022లో 'రెడ్డి గారి ఇంట్లో రౌడీయిజం' అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది వర్షా విశ్వనాథ్. ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు. మలయాళంలో కూడా ఒక సినిమా చేసింది కానీ అది కూడా ప్రేక్షకులను పెద్దగా అలరించలేదు. ప్రస్తుతం 'మటన్ సూప్' అనే సినిమాలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక ఈమె అందం, అభినయానికి ఆడియన్స్ కాదు సెలబ్రిటీలు కూడా ఫిదా అయిపోతున్నారు.. ఫర్ఫెక్ట్ ఫిగర్ మెయింటైన్ చేస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది వర్షా విశ్వనాథ్. వాణి విశ్వనాథ్ కెరియర్ విషయానికి వస్తే.. ఒకప్పుడు తన అందంతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ధర్మతేజ, సాహసమే నా ఊపిరి, మామ అల్లుడు, కొదమ సింహం, సర్పయాగం, పరిష్కారం, సామ్రాట్ అశోక, ఘరానా మొగుడు, గ్యాంగ్ మాస్టర్ వంటి సూపర్ హిట్ చిత్రాలలో నటించింది. ఇక మధ్యలో కొంచెం గ్యాప్ తీసుకొని రాజకీయాలలో సందడి చేసిన ఈమె.. ఒక ప్రముఖ పార్టీలో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పోటీ చేయాలనుకుంది. కానీ తన ఆలోచనను విరమించుకుంది.ఇప్పుడు మళ్లీ సినిమాలలో బిజీ అవుతోంది ఈ ముద్దుగుమ్మ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన జయ జానకి నాయక సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన ఈమె ఆ తర్వాత కూడా పలు చిత్రాలలో నటించింది.



# రెండున్నర నెలల్లో రెండు.. రవితేజ హిట్ ట్రాక్ ఎక్కేస్తారా?

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ.. రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. నాన్ స్టాప్ గా ఓ సినిమా తర్వాత మరో చిత్రాన్ని పట్టాలెక్కిస్తున్నారు. పలు ప్రాజెక్టులను లైన్ లో కూడా పెడుతున్నారు. కానీ సరైన హిట్ కోసం మాత్రం కొంతకాలంగా మాత్రం వెయిట్ చేస్తూనే ఉన్నారు రవితేజ. ధమాకాతో సూపర్ హిట్ అందుకున్న ఆయన.. ఆ తర్వాత రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు, ఈగల్, మిస్టర్ బచ్చన్ సినిమాల్లో నటించారు. కానీ అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయారు. ఇప్పుడు మాస్ జాతర మూవీతో మరికొద్ది ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. ఇప్పుడు అక్టోబర్ 31వ తేదీన ఆ సినిమా రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ ఎంటర్టైనర్ గా భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీని యంగ్ ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుండగా.. ధమాకా మ్యాజిక్ మళ్ళీ రిపీట్ అవుతుందనే అంచనా ఉన్నాయి. త్వరలో ప్రమోషన్స్ ను స్టార్ట్ చేయనున్నారు మేకర్స్. అయితే అక్టోబర్ 31న బాహుబలి ఎపిక్ రీ రిలీజ్ తప్ప మిగతా ఏ సినిమా రిలీజ్ అవ్వడం లేదు. కాబట్టి టాక్ బాగుంటే మాస్ జాతర హిట్ గా నిలిచే అవకాశం ఉంది. అదే సమయంలో రవితేజ ఇప్పుడు.. కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ మూవీ షూటింగ్ ను జెట్ స్పీడ్ లో జరుపుతున్నారు మేకర్స్. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయాలని చూస్తున్నారు. జనవరి 13న మూవీని విడుదల చేసేందుకు



డిసైడ్ అయ్యారని తెలుస్తోంది. అందుకు రవితేజ గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చారని సమాచారం. అయితే ఇప్పుడు అక్టోబర్ 31న ఓ మూవీ.. జనవరి 13న మరో మూవీతో రవితేజ రానున్నారన్నమాట. అంటే 75 రోజుల్లో రెండు సినిమాలు రానున్నాయి. అయితే ఓ స్టార్ హీరో నటించిన రెండు సినిమాలు.. రెండున్నర నెలల్లో విడుదలవ్వడమంటే మామూలు విషయం కాదు. అభిమానులకు మాత్రం పండుగే. అదే సమయంలో ఇప్పుడు మాస్ జాతర, కిషోర్ తిరుమల సినిమాలు మంచి విజయం సాధిస్తే మాత్రం.. రవితేజ హిట్ ట్రాక్ ఎక్కడం గ్యారంటీ. మరేం జరుగుతుందో అంతా వేచి చూడాలి.

# ప్యాన్ వార్ తో హీరోయిన్లు కూడా తిట్టుకున్నారా?



హీరోయిన్ల మధ్య అప్పుడప్పుడు చిన్నపాటి వైరాలు సహజం. అవి చినిగి చినిగి గాలి వానాల మారితేనే సన్నివేశం సీరియస్ అవుతుంది. స్టార్ హీరోల సరసన నటించే విషయంలోనూ.. అవకాశాల కోసం పోటీ పడే సమయంలోనూ ఇలాంటి క్లాషెస్ వస్తుంటాయి. దీంతో ఇద్దరి మధ్య గ్యాప్ పెరుగుతుంది. స్నేహితులు కూడా బద్ధశత్రువుల్లా మారుతుంటారు. మళ్లీ ఆ పొరపొచ్చాలు తొలగిపోవడానికి కొంత సమయం పడు తుంది. కానీ ఈ మధ్యలో ప్యాన్ వార్ల్ల కూడా నెట్టింట సంచలనమవుతుంటాయి. ఇండస్ట్రీలో హెల్దీ వాతావరణం: ఇవి ఇంకా ప్రమాద రకమైనవి. లేని వివాదాలు కూడా ఇలాంటి వార్లు కారణంగా అప్పుడప్పుడు తెరపైకి వస్తుంటాయి. తాజాగా అలాంటి వివాదం ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. దీపికా పదుకొణే-అలియాభట్ మధ్య వృత్తిపరంగా చాలా కాలంగా పోటీ ఉంది. దీన్ని వార్ సవాల్ గానే స్వీకరిస్తారు. నటిగా ఎవరికి వారే బెస్ట్ అంటూ ముందు కెళ్తుంటారు. ఇదంతా ప్రొఫెషనల్ గా సాగే యుద్ధం. దాన్ని వారు ఎంత మాత్రం పట్టించుకోరు. వ్యక్తిగతంగా ఇద్దరు మంచి స్నేహితులు కూడా. అయితే ఇద్దరి మధ్య లివీస్ బ్రాండ్ ఇప్పుడు చిచ్చు పెట్టినట్లు కనిపిస్తోంది. భగ్గుమన్న సోషల్ మీడియా: ప్రఖ్యాత అమెరికా దుస్తులు బ్రాండ్ లివీస్ కు దీపికా పదుకొణే చాలా కాలంగా బ్రాండ్ అంబాసిడర్ గా పని చేస్తోంది. అయితే తాజాగా దీపిక తప్పుకోవడంతో ఆబాధ్యతలు అలియాభట్ తీసుకుంది. ఈ విషయం బయటకు రావడంతో దీపిక అభిమానులు సోషల్ మీడియా వేదికగా మండిపడుతున్నారు. దీపికను ఏ కారణంగా తప్పించారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా అగ్రిమెంట్ ఉన్నా? తప్పించడానికి గల కారణాలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. పనిలో పనిగా అలియాభట్ ని కూడా ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. అలియాభట్ టంగ్ స్లిప్ : దీంతో అలియా అభిమాన వర్గం కూడా కౌంటర్ ఎటాక్ కి దిగింది. ఇది ఏ స్థాయికి చేరిందంటే? ఏకంగా విషయం దీపికా పదుకొణే- అలియాభట్ భట్ లకు చేరింది. దీంతో దీపిక సోషల్ మీడియాలో జరుగుతోన్న యుద్ధాన్ని అభిమానులు ఆపాలని కోరిందిట. అలియాభట్ కూడా తన అభిమానుల్ని రిక్వెస్ట్ చేసిందిట. కానీ అలియాభట్ తన అభిమానులకు బధులు దీపిక అభిమానులు వెనక్కి తగ్గాలని కోరిందిట. దీంతో దీపికా పదుకొణే అలియాభట్ కి ఫోన్ చేసి ఇదేం న్యాయమంటూ అడిగిందిట. ప్రతీగా అలియాభట్ కూడా కాస్త సీరియస్ గానే సమాధానం ఇచ్చిందని బాలీవుడ్ మీడియా ఓ కథనంలో పేర్కొంది

# 'లిటిల్ హార్ట్స్' బాక్సాఫీస్.. జెట్ స్పీడ్ లో బ్రేక్ ఈవెన్

రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి.. మూడో రోజే లాభాల్లోకి.. ఇలా జరిగి చాలా గ్యాప్ వచ్చిందనే చెప్పాలి. ఇప్పుడు లిటిల్ హార్ట్స్ మూవీ ఆ ఫీట్ అందుకుని దూసుకుపోతోంది. ఘాటీ, మదరాసి వంటి స్టార్ క్యాస్టింగ్ నటించిన సినిమాలతో కలిసి రిలీజ్ అయిన ఆ సినిమా తేలిపోతుందనుకుంటే.. వాటిని వెనక్కి నెట్టి దూసుకుపోతోంది. కంటెంట్ ఉంటే బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని మరోసారి నిరూపించింది. భారీ తారాగణం ఉన్న సినిమాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో కలెక్షన్లు రాబడుతోంది. అయితే మౌళి తనూజ్ ప్రశాంత్, శివాని నాగరం జంటగా నటించిన ఆ మూవీకి సాయి మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ సంస్థతో కలిసి ఆదిత్య హాసన్ నిర్మించారు. రూ.కోటిన్నర వ్యయంతో రూపొందిన లిటిల్ హార్ట్స్ మూవీ.. ఈటీవీ విన్ ఓటీటీలో రిలీజ్ చేయాలని ప్లాన్ తో తెరకెక్కించారు. అయితే ఫన్ వర్కౌట్ అవుతుందని అనిపించడంతో నిర్మాత బన్నీ వాసు వద్దకు తీసుకెళ్లారు మేకర్స్. ఆయనకు నచ్చడంతో వంశీ నందిపాటితో కలిసి థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేసి రిలీజ్ చేశారు. రెండున్నర కోట్లకు రైట్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే కంటెంట్ పై నమ్మకంతో రిలీజ్ కు ముందు పెయిడ్ ప్రీమియర్స్ వేయగా.. సూపర్ పాజిటివ్ టాక్ వచ్చింది. అది ఫస్ట్ రోజు ఫుల్ గా స్ప్రెడ్ అయింది. రూ. 1.35 కోట్లకుపైగా ఓపెనింగ్స్ రాబట్టిన లిటిల్ హార్ట్స్.. రెండో రోజు భారీ వసూళ్లు సాధించింది. రూ.రెండున్నర కోట్లు కలెక్ట్ చేసింది. ఇక ఆదివారం అయితే అదరగొట్టేసింది. మూడున్నర కోట్ల (రూ. 3.65 కోట్లు) రాబట్టి.. బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకుని లాభాల్లోకి వెళ్ళిపోయింది. గ్రాస్ విషయానికి వస్తే 10 కోట్ల రూపాయలు దాటిందని తెలుస్తోంది. దీంతో ఇప్పటికే లిటిల్ హార్ట్స్ రూ.10 కోట్ల క్లబ్ లోకి వెళ్ళిపోయింది. మరికొన్ని రోజుల్లో రూ.25 కోట్ల మార్క్ అందుకోనుందని అర్థమవుతుంది. తెలుగు రాష్ట్రాలతోపాటు యూఎస్ లో కూడా అదరగొడుతోంది. వీకెండ్స్ లో మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్లలో హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. షోలు పెరుగుతు న్నాయి. కానీ టికెట్స్ దొరకడం లేదు. అంతలా ఆడియన్స్ ఎగబడి సినిమాను చూస్తున్నారు. మొత్తానికి చిన్న మూవీగా రిలీజ్ అయి భారీ విజయం సాధించింది. బన్నీ వాసు, వంశీ నందిపాటిల పంట పండించింది. మరి ఫుల్ రన్ లో ఎంత రాబడుతుందో వేచి చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**